



చెక్కు అందజేస్తున్న కలెక్టర్, మేయర్, ఎమ్మెల్యేలు

చలానాల కోసం రోడ్డెక్కారు

- పెండింగ్ సొమ్ము వసూలుకు కర్నూలు పోలీసుల స్పెషల్ డ్రైవ్
- ఏడాదిలో రూ.17 కోట్లు వసూలు - అడుగడుగునా ఆపుతుండటంతో వాహనదారుల బేజారు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పెండింగ్ చలానాల స్పెషల్ డ్రైవ్ పేరుతో ట్రాఫిక్ పోలీసులంతా రోడ్డుపైకి వచ్చేస్తున్నారు. అడుగడుగునా వాహనాలను ఆపుతూ చలానాలు ఏమైనా పెండింగ్ ఉన్నాయోమో అని చెక్ చేసి పంపుతున్నారు. పదేపదే ఆపుతుండటంతో వాహనదారుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఆన్‌లైన్‌లో వాహనాల జరిమానాల విధానాన్ని తీసుకొచ్చిన తరువాత కొద్ది మంది మాత్రమే చాలానాల మొత్తాన్ని కడుతున్నారు. చాలా మంది అలానే వదిలేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి ఫొటో తీసి ఆన్‌లైన్‌లో జరిమానా వేసినా ఫలితం లేకుండా పోతోంది. పెండింగ్ చలానాలు భారీగా పేరుకుపోవడంతో పెండింగ్ చలానాల వసూలుకు నగరంలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ పోలీసులంతా రోడ్డు మీదకు వచ్చి వాహనాలను ఆపి పెండింగ్ చలానాలు ఏమైనా ఉన్నాయా? లేదా? అని చెక్ చేస్తున్నారు. పెండింగ్ చలానాలు లేని వాటిని మాత్రమే పంపుతున్నారు. చలానాలు పెండింగ్ ఉన్న వారి నుంచి ఆ మొత్తాన్ని ఆన్‌లైన్‌లో కట్టిస్తున్నారు. గతంలో కర్నూలు నగరంలో 57 మంది ట్రాఫిక్ పోలీసులు ఉండగా ఆ సంఖ్యను 113కు పెంచారు. 2021లో మొత్తం రూ.8.87 కోట్ల విలువైన చలానాలను ఆన్‌లైన్‌లో వేశారు. అయితే అందులో రూ.2.99 కోట్లు మాత్రమే వాహనదారులు చెల్లించారు. దాంతో ఈ ఏడాదిలో నాలుగు నెలలుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కర్నూలు నగరంలోని సిక్యాంప్ సెంటర్ నుంచి బళ్లారి చౌరస్తా వరకూ వెళ్లాలంటే రెండు, మూడు చోట్ల ట్రాఫిక్ పోలీసులు వాహనాన్ని ఆపుతున్నారు. పెండింగ్ చలానాలు ఉన్న వాహనదారులపై ఈ స్పెషల్ డ్రైవ్ ప్రభావం చూపుతున్నా చలానాలేవీ పెండింగ్ లేని వాహనదారులకు ఈ స్పెషల్ డ్రైవ్ తలనొప్పిగా మారింది. పదే పదే ఆపుతుండటంతో తమ సమయం వృథా అవుతోందని వాహనదారుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. తమను ఆపడం వల్ల ప్రభుత్వానికి ఒక్క రుపాయి కూడా ఆదాయం రాదని, తమను పదే పదే విసిగించడం తగదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలా కర్నూలు పోలీసులు 2022 ఏడాది మొత్తంలో రూ.7.05 కోట్ల విలువైన చలానాలను వాహనదారుల నుంచి వసూలు చేశారు. దాంతో పాటు కొత్తగా రూ.7.17 కోట్లు చలానాల రూపంలో ఫైన్ వేశారు.



కర్నూలు నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను ఆపుతున్న ట్రాఫిక్ పోలీసులు

ఫోన్లు చేసి మరీ...

పెండింగ్ చలానాలను కట్టాలని ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులకు ఫోన్లు చేసి మరీ కోరుతున్నారు. నెట్‌వర్క్ కంపెనీల నిబంధనల ప్రకారం మూడు నెలలు వాడని నంబర్లను మళ్లీ మార్కెట్‌లోకి తీసుకొస్తారు. ఇలా నంబర్ ఒకటే ఉన్నా వినియోగదారులు మారిపోతారు. వాహనానికి జరిమానా విధించినప్పటికి ఉన్న ఫోన్ నంబర్లు చాలా మందికి లేవు. మీ వాహనానికి చలానా పెండింగ్ ఉంది అని ఫోన్ చేయడంతో తొలుత ఆశ్చర్యపోతున్నారు. తరువాత అది గతంలో నంబర్ వాడిన వారిదని తెలుసుకుంటున్నారు. ట్రాఫిక్ పోలీసులు చేసే ఫోన్లను తట్టుకోలేక ఓ వ్యక్తి ఏకంగా తన నంబర్‌ను పక్కన పడేయాల్సి వచ్చింది. ఇలా పెండింగ్ చలానాల వసూలుకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు అనుసరిస్తున్న విధానాలపై ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

జగనన్న తోడు కింద రూ.33.28 లక్షలు పంపిణీ

- కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

చిరు వ్యాపారుల ఉపాధికి ఊతంగా ఉన్న జగనన్న తోడు పథకం 6వ విడతలో జిల్లాలోని 16,266 మంది లబ్ధిదారులకు రూ.33.28 లక్షల బ్యాంకు ఖాతాలకు జమ చేశామని కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం జగనన్న తోడు పథకం ఆరవ విడతలో భాగంగా చిరు వ్యాపారులు, సంబంధించిన వడ్డీ రీఇంబర్స్‌మెంట్‌ను ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు పథకం 6వ విడతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 9,285 మంది లబ్ధిదారులు, పట్టణ ప్రాంతంలో 6,941 మంది మొత్తం 16,266 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి పది వేలు చొప్పున రూ.33.28 లక్షల రూపాయలు లబ్ధిదారులకు జమ చేయడం జరిగిందన్నారు. చిరు వ్యాపారులు వడ్డీల ఊబిలో చిక్కుకోకుండా వడ్డీ భారం పూర్తిగా ప్రభుత్వమే వారికి అన్ని విధాలా తోడుగా నిలబడేందుకు జగనన్న తోడు పథకాన్ని అమలు చేసిందన్నారు. జిల్లాలో జగనన్న తోడు పథకం కింద ఇప్పటివరకు 6 విడతలు కలిపి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని 79వేల 853మందికి రూ.79.89 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేలు, మేయర్ లబ్ధిదారులకు మెగా చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి వెంకట సుబ్బయ్య, మెప్మా పిడి నాగశివలీల, ఎపిడి శ్రీధర్ రావు, ఎల్‌డిఎం వెంకట నారాయణ, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటిలో ఇండోర్ స్టేడియం ప్రారంభం

నగర శివారులోని జగన్నాథ గట్టు సమీపంలో ఉన్న ట్రిబుల్ ఐటి డిఎం విద్యాసంస్థలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండోర్ స్టేడియాన్ని బుధవారం కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆన్లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంస్థ డైరెక్టర్ సోమయాజులు, రిజిస్టర్ గురుమూర్తి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇండోర్ ఆటలు ఆడుకునేందుకు ఈ స్టేడియం ఉపయోగపడుతుందన్నారు. రూ.3 కోట్లతో చేయడం నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంస్థకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గణతంత్ర వేడుకల్లో 12 శకటాల ప్రదర్శన

- జెసి రామసుందర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 12 ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జెసి రామసుందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లో ఆయన తన చాంబర్లో శకటాల ప్రదర్శనపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఆయా శాఖలకు సంబంధించిన నమూనాలను కూడా పరిశీలించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వారి శకటంలో పందిపాడు సర్వే ఫొటోలు, రోవర్, డ్రోన్, ఎల్పిఎం, జిల్లాలో పూర్తిగా సర్వే చేసిన గ్రామాల సంఖ్య మెదలగు వివరాలు ఉండేలా చూడాలన్నారు. డిఆర్‌డిఎ శకటానికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక ప్రత్యక్షంగా తీసుకుంటున్న వారు, గొర్రెలు స్కీం పొందినవారు, కోళ్ల స్కీం తీసుకున్నవారు, ఆసరా, జగనన్న తోడు, వివిధ రకాల లబ్ధిదారుల వివరాలు వివరంగా చూపెట్టాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్త పథకాలు ఐన సెక్రటేరియట్, డిజిటల్ లైబ్రరీ , హెల్త్ క్లినిక్ , బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లను లైవ్ మోడల్స్ తయారు చేసి శకటం ద్వారా చూపించాలన్నారు. డిఆర్ఒ నాగేశ్వరరావు, 12 శకటాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జెసి

కూలిరేట్లు పెంపు జిఒను అమలు చేయాలి

- మూడవరోజు హమాలీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



కర్నూలులో నిరసన చేపడుతున్న నాయకులు

ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల కూలీరేట్లకు సంబంధించిన జిఒను అమలు చేసి కూలీరేట్లు పెంచాలని కోరుతూ కర్నూల్ సివిల్ సప్లయ్ గోడౌన్ ముందు కార్మికులు మూడవరోజు నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమానికి గోడౌన్ హమాలీల సహాయ కార్యదర్శి మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించారు. సివిల్ సప్లయ్స్ హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణ , సివిల్ సప్లై హమాలీ , కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బజారన్న నిరసనను ఉద్దేశించి మాట్లాడారు. నిరసన కార్యక్రమం మూడవ రోజుకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వ అధికారుల నుండి, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే జిఒ విడుదల అయ్యేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఎంఎల్ఎస్ పాయింట్లలో నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గడ్డి తింటూ నిరసన తెలిపారు. ఇందులో కర్నూలు పాయింటు ప్రధాన కార్యదర్శి సోలోమోనురాజు, సహాయ కార్యదర్శి మహమ్మద్ గౌస్, చంద్ర ,ప్రకాష్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి సంఘీభావం

గూడూరు: పెంచిన కూలి రేట్లు జిఒను విడుదల చేయాలని బుధవారం మూడో రోజు తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఆకెపోగు ప్రభాకర్, గజేంద్ర, గోపాల్, సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్, ఎఐటియుసి నాయకులు రాజు మాట్లాడుతూ పాత కూలి రేట్లు ఒప్పందం ముగిసిన సంవత్సరం అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపై ఇటువంటి పాలన చేస్తుందో అర్థమవుతుందన్నారు. హమాలీల రేట్లు జిఒ విడుదల అయ్యే వరకు వారికి అన్ని విధాలుగా అన్ని ప్రతిపక్ష పార్టీలు మద్దతుగా నిలుస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులు కొత్త కూలి రేట్లు జీవన్ విడుదల చేయాలని, లేని పక్షంలో సిఐటియు, ఎఐటియుసి కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. సివిల్ సప్లయ్స్ హమాలీ యూనియన్ జిల్లా కోశాధికారి కె. రాజశేఖర్, కొమ్ము రాజు, సోమలింగడు, రంగడు, మద్దిలేటి, మధు, సుధాకర్, మధు, చిన్నరాజు, భూత ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

- ఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్షులు వెంగళ్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ఎపిఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్షుడు సిహెచ్.వెంగళ్ రెడ్డి జిల్లా అధికారులను కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని డిఆర్ఒ చాంబరు కార్యాలయంలో ఉద్యోగుల సంక్షేమ నిధి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న వెంగల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగుల సంక్షేమ నిధికి దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులందరికీ త్వరగా నిధులు విడుదల చేయాలని డిఆర్ఒ ను కోరారు. నిధుల విషయంలో జాప్యం లేకుండా చూడాలని విన్నవించారు. డిఆర్ఒ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 84 మందికి సంక్షేమ నిధి ద్వారా రూ.20 వేల చొప్పున రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. అవసరమైతే దరఖాస్తు చేస్తున్న వారి వివరాలను పరిశీలించి ఉన్నతాధికారులకు పంపించి అన్ని విధాలుగా న్యాయం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఖజానా అధికారితో పాటు ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిలేటి ఇతర నాయకులు పాల్గొన్నారు.



ఉద్యోగుల సంక్షేమ నిధి కమిటీ సమావేశంలో డిఆర్ఒ, ఉద్యోగ సంఘాల నేతలు

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో బుదవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. వేడుకలకు ఆర్ఐ దుర్గాలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై భోగి, మకర సంక్రాంతి, కనుమ గురించి చిన్నారులకు వివరించారు. పండగను పల్లెప్రజలు మూడు రోజుల పాటు అంగ రంగ వైభవంగా జరుపుకుంటారన్నారు. ముందుగా నిర్వహించిన గాలిపటాలు ఎగురవేయడం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ముంతాజ్ బేగం, రాధ పాల్గొన్నారు.





పొక్లెయినర్‌తో ఇల్లు కూల్చివేస్తున్న దృశ్య

వలసెళ్ళిన పేదల ఇల్లు కూల్చివేత

బడాబాబులకే అధికారుల వంత..?

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలం కంభదహాల్‌లో ఆర్అండ్‌బి రోడ్డులో లింగమ్మ అక్రమంగా ఇల్లు కట్టుకొన్నారని తహసీల్దార్ శివశంకర్ నాయక్, ఎంపిడిఒ రాముడు బుధవారం ఆర్ అండ్‌బి ఎఇ లక్ష్మినారాయణ తెచ్చిన ఉత్తర్వుల మేరకు కూల్చివేశారు. ఊర్లో సెంటు భూమిలేని లింగమ్మకు భర్త చనిపోయి ఏళ్ళు కాగా కూలినాలి చేసుకొనీ బతుకీడుస్తూ మూడు నెలల క్రితం ఒక్కగానొక్క కుమారుడికి పెళ్లి చేసి ఇటీవల పత్తిసుగ్గికెళ్ళినట్లు తెలిసింది. కడసారి అయినా చూసుకోవడానికి వీలులేకుండా గూడును నేలమట్టం చేయడంతో చూపరులను కలచివేసింది. ఇక్కడే అనేక దౌర్జన్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి.యాభైఏళ్ల క్రితం గ్రామానికి చెందిన గిర్నీ అనుమంతు దగ్గర బాధిత కుటుంబం స్థలం కొన్నారు. అంతకంటే ముందే అదే కొట్టం స్థలానికి అనుకోని గ్రామ పెద్ద నాగభూషణంరెడ్డి తల్లిదండ్రులు 50 అడుగుల రోడ్డు స్థలాన్ని వదిలి ఇటుగా దళితుల కాలనీ ఉందన్న అక్కసుతో ఉత్తరం దిక్కుకు నివాసం ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎమ్మిగనూరు నుండి బెళగల్ మీదుగా కర్నూలుకు అధిక రాకపోకలతో రోడ్డు స్థలాలకు డిమాండ్ పెరిగింది. నాగభూషణంరెడ్డి ఇటుగా దుకాణ సముదాయంకు లింగమ్మ గూడు అందుకు అడ్డుగా ఉందని వదలాలని దౌర్జన్యం చేయడంతో ఇక్కడే లింగమ్మ మరీ కొందరు గ్రామస్తులు రోడ్డు స్థలంలో అనేకమంది కట్టుకొన్నారని ఏళ్లుగా ఈ రోడ్డు స్థలమే నిలువ నీడగా ఉందని తిరగబడితే ఏకంగా కోర్టులో దావా వేసి ప్రతాపాన్ని ప్రదర్శించినట్లు తెలిసింది. ఇక్కడే అధికారులు కూడా బడాబాబులకే వంత పాడి గూడును నేలమట్టం చేయడం చర్చనీయాంశమైంది. బస్టాంబు ప్రాంగణం వృధాగా ఉన్నా ఆర్అండ్‌బిలోని విశ్రాంత ఉద్యోగులు కోట్ల విలువైన రోడ్డు స్థలాలు ఆక్రమించి ఏకంగా కాంప్లెక్స్‌లు నిర్మించిన్నా కనీస చర్యలు ఏమయ్యాయంటూ మండిపడుతున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక సి.బెళగల్ మండలంలో వైసిపి నాయకుల ఆగడాలు మితిమీరిపోయాయాని, అందుకు అధికారులు కూడా మెప్పుకోసం బడుగులపైనే అధికారదర్పం చూపిస్తున్నారు.

రైతుభరోసా భవన నిర్మాణాల తనిఖీ

ప్రజాశక్తి-సి బెళగల్ : మండలంలోని ఈర్లదిన్నే, కొత్తకోట గ్రామాల్లో నిర్మాణంలోనున్న రైతుభరోసా భవనాలను ఎఒ మల్లేష్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. పనులను నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తెదారులకు సూచించారు. రైతుభరోసా కేంద్రాలను పరిశీలించి రైతులకు అందుబాటులో ఉండి ఈ పంట నమోదును వేగవంతం చేయాల్సిందిగా సిబ్బందికి కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు, షరీఫ్, చంద్రశేఖర్ రైతులు పాల్గొన్నారు.

కళ్లను పదికాలాలపాటు కాపాడుకోండి

ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రతి మనిషికి ముఖ్యమైన అవయవం కళ్ళని ఆటో డ్రైవర్లు కళ్ళ పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా ప్రతి ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకుని పదికాలాలపాటు కాపాడుకోవాలని ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ ఎం.జయప్రకాష్ ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు. బుధవారం ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ వినాయక టెంపుల్ ఆవరణలో ఉన్న భగవాన్ శ్రీ బాల సాయి క్లినిక్ నందు డాక్టర్ ఎం.జయ ప్రకాష్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమాన్ని చేపట్టారు. వైద్యులు డాక్టర్.ఏం. జయప్రకాష్. నైస్ కంప్యూటర్ అధినేత రాయపాటి శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, సిఐటియు న్యూ సిటీ నగర అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, సిహెచ్.సాయిబాబా, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ హాజరయ్యారు. డాక్టర్ఏం.జయప్రకాష్, రాయపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అనునిత్యం ప్రతిరోజు వందల కిలోమీటర్లు రాత్రనకాపగలనకా ఆటో డ్రైవర్లువాహనాలు నడుపుతూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని అలాంటి వారంతా కళ్ళ పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని కళ్ళను కాపాడుకోవాలన్నారు. సురక్షితంగా ఉండేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి డాక్టర్లను సంప్రదించి సలహాలు సూచనలు పాటించాలన్నారు.



ఆటో డ్రైవర్‌కు కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ జయక్రాశ్


200 ఆటో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు సుధాకరప్ప, యేసు, ఆటో యూనియన్ న్యూ సిటీ అధ్యక్షులు ఎస్.హుస్సేన్ వలి, ఉపాధ్యక్షులు ఎస్.మాలిక్ బాష, నభి సాహెబ్, ఆటో యూనియన్ అడ్డాల నాయకులు జేబ్స్, మద్దిలేటి, మధు, శంకర్, నాగరాజు, గోపాల్, మాలిక్, తిమ్మయ్య అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

విద్యార్థి యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్

ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని ఫిబ్రవరి 20 నుండి హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని విద్యార్థి,యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం కర్నూలు పట్టణంలో ఎస్‌టియు భవన్‌లో విద్యార్థి, యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు కెవి.నారాయణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆర్లప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప, సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్.రాధాకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, బిసి,ఎస్‌సి,ఎస్‌టి మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి భరత్ కుమార్, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ బాబు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటుతున్నా ప్రత్యేక హోదా విభజన హామీల గురించి మాట్లాడకుండా విద్యార్థులను, యువజనలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ప్రత్యేక హోదా విభజన హామీలు నా ప్రభుత్వం వస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా సాధిస్తానని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు విద్యార్థులతో కలిసి మాట్లాడిన ముఖ్యమంత్రి ఈరోజున ఢిల్లీకి వెళ్లడం తప్ప యువజన హామీలు, ప్రత్యేక హోదా గురించి మాట్లాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాయలసీమకు రావలసిన ప్రత్యేక నిధులు, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిన 11 విశ్వవిద్యాలయాల నిధులు గురించి మాట్లాడటం లేదన్నారు. అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ,గిరిజన యూనివర్సిటీ ,పెట్రోలియం యూనివర్సిటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. క్యాన్సర్ హాస్పిటల్ నిధులు, కడప ఉక్కు పరిశ్రమ, కేంద్ర ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను నయవంచన చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను, యువకులను చైతన్య పరిచే దిశగా పోరాటాలు రూపొందించి ప్రత్యేకత హోదాను సాధిస్తామని ఈనెల 20న హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు విద్యార్థి యువజన సంఘాలతో పాటు విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో బస్సు యాత్ర బయలుదేరుతున్నదని, ఈ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు.




మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

బిఎస్ఎన్ఎల్ ఫైబర్ ఇంటర్నెట్ కొత్త ఆఫర్లు

గ్రామీణ ప్రాంతాల్లో రూ.399 ఫైబర్ ఇంటర్నెట్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడానికి అతి తక్కువ ధర కేవలం రూ. 399 స్పీడుతో 30 ఎంబిపిఎస్ స్పీడుతో 1000 జి బి (1టిబి) డేటా డౌన్లోడ్ లిమిట్ తో కొత్త ఆఫర్‌ను 'హోమ్ వైఫై లేదా ఘర్ కా వైఫై' ప్రవేశపెట్టిందని బిఎస్ఎన్ఎల్ కర్నూలు జనరల్ మేనేజర్ జి.రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రాంత ప్రజలకు వీలుగా కొత్త ప్లాన్ ఫైబర్ బేసిక్ నియో పేరుతో రూ.449 30 ఎంబిపిఎస్ స్పీడుతో 3300 జిబి డేటా డౌన్లోడ్ లిమిట్‌తో ప్రవేశపెట్టిందని తెలిపారు. కర్నూలు జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బిఎస్ఎన్ఎల్ సర్వీసులను వాడి ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్‌ను బలపరచాలని జనరల్ మేనేజర్ జి.రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒటిటి సర్వీసులతో అపరిమితమైన వినోదం :బిఎస్ఎన్ఎల్ ఫైబర్ ఇంటర్నెట్ ద్వారా అందించే ఒటిటి సర్వీసుల ద్వారా అపరిమితమైన వినోదాన్ని ఎటువంటి టివి కనెక్షన్ అవసరం లేకుండా సీరియల్స్ , కొత్తగా విడుదలైన మూవీస్, న్యూస్ చానళ్లను వీక్షించవచ్చని తెలిపారు. అన్నీ ఫైబర్ ఇంటర్నెట్ ప్లాన్లకు మొదటి నెలలో తెలుగు ఆహా వంటి ఉచిత ఒటిటి సర్వీసులను అందజేస్తున్నామని తెలిపారు. ఫైబర్ వేయలేని గ్రామాలకు వైర్లెస్ ఎయిర్ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సర్వీసులను అందిస్తు న్నామని తెలిపారు. లోకల్ కేబుల్ ఆపరేటర్లు, ఎంఎస్ఒలు బిఎస్ఎన్ఎల్‌తో బిజినెస్ చేయడానికి ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. ఇటీవలే కర్నూలు బిజినెస్ ఏరియా డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఎల్.సుధాకర్ బాబు బాధ్యతలు స్వీకరించారని ,మరింత మెరుగైన సేవలను అందించగల మని తెలిపారు.

బాలసాయి బాబా 62 వ జన్మదిన వేడుకలు

14న ప్రపంచ శాంతి సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్



భగవాన్ శ్రీ బలసాయి బాబా 62 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు భగవాన్ బలసాయి బాబా సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రామారావు తెలిపారు. బుధవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. బలసాయి బాబా 62 వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ నెల 14న బాబా వారి జన్మదిన సందర్భంగా ఉదయం 7 గంటలకు శ్రీ చక్రం, బలసాయి బాబా అర్చన, అభిషేకం, భజన 9 గంటలకు మెగా మెడికల్ క్యాంపు, అమ్మ హాస్పిటల్, ఆర్కా హాస్పిటల్, ఒమిని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేయబడునన్నారు.10 గంటలకు జ్యోతిప్రజ్వలన ,ప్రపంచ శాంతి సదస్సు మధ్యాహ్నం 1 గంటకు ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు ఈటివి పాడుతా తీయగా ఆధ్వర్యంలో ఆర్కెస్ట్రా బాలసాయి బాబా సంకీర్తన పాటల కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు బలసాయి బాబా జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీస్సులు తీసుకుని ప్రసాదాన్ని తీసుకోగలరని కోరారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి

- డిఇఒ రంగారెడ్డి

ప్రజాశక్తి - గోనెగండ్ల


అభ్యసన ప్రమాణాలను పరిశీలిస్తున్న డిఇఒ

జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు డిఇఒ రంగారెడ్డి తెలిపారు. బుధవారం గోనెగండ్లలోని కురువపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ వినోద్ కుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 17 నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, ఎప్పటికప్పుడు రివిజన్ టెస్టులు నిర్వహించి సబ్జెక్టుల పరీక్షలపై అవగాహన కల్పించి చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు వర్క్ బుక్ పూర్తి చేస్తున్నారా లేదా అని, ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్లు, డైరీలు రాస్తున్నారా లేదా అని తెలుసుకోవడంతో పాటు విద్యార్థుల్లో అభ్యసన ప్రమాణాలను పరిశీలించారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


బహుమతులు అందజేస్తున్న జగన్మోహన్‌రెడ్డి

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ అంతర్ రాష్ట్ర పురుషులు, మహిళల వాలీబాల్ పోటీలు నిర్వహించారు. జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన వైఎస్ఆర్ అంతర్ రాష్ట్ర మహిళా వాలీబాల్ ఫైనల్ పోటీల్లో గెలిచిన వారికి మొదటి బహుమతి బెంగళూరు రూ.15,116, రెండో బహుమతి కర్నూలు రూ.10,016, మూడో బహుమతి ఉత్తర కర్ణాటక రూ.5,016, నాలుగో బహుమతి కర్నూలు బి.టీంకు రూ.3,016 జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. వాలీబాల్ ఆర్గనైజర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహ్మద్, బాబా ఖాన్, వైసిపి పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, టౌన్ బ్యాంకు చైర్మన్ యుకె.రాజశేఖర్, విక్రమ్, రఘు, వెంకటేష్, నరసింహులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లోనే భోజనం చేయాలి : పీడీ

ప్రజాశక్తి - చిప్పగిరి

గర్భిణులు, బాలింతలు రక్తహీనతకు గురికాకుండా తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే వేడివేడి పౌష్టికాహారంతో కూడిన భోజనం కేంద్రానికి వచ్చి తినాలని ఐసిడిఎస్ పీడీ కెఎల్ఎన్.కుమారి సూచించారు. బుధవారం చిప్పగిరిలోని 1, 4వ అంగన్వాడీ కేంద్రాల్లో ఆలూరు సిడిపిఒ లలిత, చిప్పగిరి సూపర్‌వైజర్ ప్రసూన ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె అంగన్వాడీ కేంద్రాల పనితీరు, అటెండెన్స్ రికార్డులను, గర్భిణులు, బాలింతలు, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే గోరు ముద్ద, పౌష్టికాహారం పంపిణీలో అలసత్వం ఉండకూడదని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు హరిత, రామతులసి, ఆయాలు పాల్గొన్నారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

- రీసర్వే పురోగతిపై ఆదోని సబ్ కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - గోనెగండ్ల

ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ఆఫ్‌లైన్‌లోనే కాకుండా ఆన్‌లైన్‌లో కూడా రికార్డుల వివరాలు రిమార్కులను జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. బుధవారం గోనెగండ్ల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. తహశీల్దార్ వేణుగోపాల్ వివిధ గ్రామాల విఆర్ఒలు రీసర్వే సిబ్బందితో కలిసి ఆయన మండలంలో జగనన్న భూ హక్కు – భూ రక్ష రీ సర్వే పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రీసర్వేను ఎఫ్ఎంబి ప్రకారం, గూగుల్ ఎర్త్ మ్యాప్ ప్రకారం ఖచ్చితంగా, పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. సర్వే పూర్తి చేసి భూహక్కు పత్రాలను పంపిణీ చేసిన గ్రామాల్లో ఏమైనా తప్పులుంటే తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి అభ్యంతరాలను ఫైల్ చేయాలని తెలిపారు.

'పెరిగిన కూలి రేట్లను అమలు చేయాలి'

ప్రజాశక్తి - ఆదోని

సివిల్ సప్లయి హమాలీలకు పెరిగిన కూలి రేట్ల జిఒను వెంటనే విడుదల చేసి, అమలు చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి పిఎస్.గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయి హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూలి రేట్లపై ప్రభుత్వంతో ఒప్పందం జరిగి ఏడాది కావస్తున్నా ఇంతవరకు అమలుకు నోచుకోకపోవడం బాధాకరమని తెలిపారు. హమాలీ కార్మికులకు ప్రమాదాలు జరిగినా, అనారోగ్యం పాలైనా వేలాది రూపాయలు ఖర్చు పెట్టి ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. హమాలీ కార్మికులకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. బి.రామాంజిని, బాబన్న, వీరేష్, అరుణ్ కుమార్, నరసింహులు, నాగరాజు, ఈరన్న పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ప్రయివేటీకరణ దారుణం

- అంగన్వాడీ వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వాలి - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్‌దేశాయి

ప్రజాశక్తి - దేవనకొండ

గ్రామీణ ప్రాంతాల్లో మహిళ, శిశుసంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ ప్రయివేటీకరణ దారుణమని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పత్తికొండ ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతిలక్ష్మి, వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ కోరారు. బుధవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షులు మాబున్ని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అందరికీ అందుబాటులో ఉండి విస్తృతమైన సేవలు అందిస్తున్న ఐసిడిఎస్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. మరిన్ని సేవలను ఐసిడిఎస్ కిందికి



ధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడీలకు గ్రాట్యుటీ, పిఎఫ్, పింఛను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అర్హత గల అంగన్వాడీలకు సూపర్‌వైజర్‌గా పదోన్నతి కల్పించాలని కోరారు. హెల్పర్స్ పదోన్నతి వయస్సును 50 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఆందోళన చేసే హక్కు అందరికీ ఉంటుందని, జిఒ 1ని వెంటనే రద్దు చేయాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యకాస మండల కార్యదర్శి మహబూబ్ బాషా, అంగన్వాడీ వర్కర్స్ నాయకులు లక్ష్మీదేవి, వెంకటలక్ష్మి, సరోజా, మంగమ్మ, భార్గవి, నాగలక్ష్మి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు

మైనార్టీ మహిళపై దాడి సిగ్గుచేటు : టిడిపి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మైనార్టీ మహిళపై దాడి చేయడం సిగ్గుచేటని, వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువయిందని టిడిపి ఎమ్మిగనూరు ముస్లిం, మైనార్టీ సెల్ అధ్యక్షులు హుస్సేన్ సాబ్, ప్రధాన కార్యదర్శి తురేగల్ నజీర్ అహ్మద్ విమర్శించారు. బుధవారం వారు టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ తూర్పు నియోజకవర్గంలో పింఛను రావడం లేదని ప్రశ్నించిన మైనార్టీ మహిళపై వైసిపి నాయకులు దాడి చేసి, ఆమె ఇంట్లో వస్తువులు ధ్వంసం చేసి, కాళ్లతో కొట్టి, కారం చల్లి దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. తనకు పింఛను రావడం లేదంటూ 'గడపగడపకు'లో రమీజా అడిగితే ఇళ్లపైకి పంపి కొట్టిస్తారా, ఆడపిల్లలు, చిన్న పిల్లలపై దాడులు ఎప్పుడైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. మహిళపై దాడులు జరుగుతున్నా మహిళా కమిషన్ ఎందుకు స్పందించడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఫరీద్, మోషిన్, నాగూర్ బాషా, సుభాన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు తనిఖీ

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని కనకవీడు, కనకవీడు పేట గ్రామాల్లో నాడు–నేడు పథకం కింద జరుగుతున్న సచివాలయం, ఆర్‌బికె, హెల్త్ సెంటర్, నూతన పాఠశాల నిర్మాణాల పనులను బుధవారం ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ కృష్ణమూర్తి, పిఆర్ ఎఇ జయన్న పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలు ఎన్నో ఏళ్ల పాటు ప్రజలకు ఉపయోగపడతాయని, కార్యాలయం నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని తెలిపారు. నాణ్యత పాటించకపోతే బిల్లు ఆపుతామని, కాంట్రాక్టర్‌పై నిషేధం కూడా విధిస్తామని హెచ్చరించారు. కాంట్రాక్టర్లు నాణ్యతలో రాజీ పడకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. సుదర్శన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవ సహాయం, వైసిపి నాయకులు ఉదయ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, భీమన్న గౌడ్, హనుమంతు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకొచ్చాం

- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

సమస్యలు తెలుసుకునేందుకు మీ ముందుకొచ్చామని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలపై అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. తెలుగు యువత జిల్లా సహాయ కార్యదర్శి నాగశయన దేశాయ్, ఎంపిటిసి వెంకటేష్, మీడియా ఇన్‌ఛార్జీ విజయరామిరెడ్డి, నాయకులు వట్టేప్ప గారి నరసింహులు, మేకల నరసింహులు పాల్గొన్నారు.

జిఒ 1ని రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-హాలహర్వి

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 1ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణస్వామి, మండల కార్యదర్శి కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం హాలహర్విలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టి, జిఒ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రశ్నించకుండా, నిరసన, ధర్నాలు చేపట్టకుండా జిఒ 1ని తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఈనెల 18న జరిగే సిఐటియు జాతీయ మహాసభల్లో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

- ఆలూరు సర్పంచి అరుణదేవి, బెంగళూరు కిషోర్

ప్రజాశక్తి-ఆలూరు

సపోర్ట్ ఫర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గుండె వ్యాధికి సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆలూరు సర్పంచి అరుణదేవి, టిడిపి నాయకులు బెంగళూర్ కిశోర్ వైద్య శిబిరానికి హాజరైన వారికి భోజన సౌకర్యం కల్పించారు. సీరియస్‌గా ఉన్న వారిని మెరుగైన చికిత్స కోసం అనంతపురంలోని కిమ్స్ ఆస్పత్రికి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి పంపుతామని వారు తెలిపారు. వైద్యులు నాగరాజు, రాంకుమార్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మహేష్, ఐ టిడిపి నాయకులు రాజు పాల్గొన్నారు.

వేగంగా భూముల రీ సర్వే

- తహశీల్దార్ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వే మండలంలో వేగంగా సాగుతోందని తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాజీపురం, తిమ్మాపురం, కుందునకుర్తి గ్రామాల్లో భూముల సర్వే పూర్తయిందని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు దాదాపు 30 శాతం సర్వే పూర్తయిందని చెప్పారు.

బెల్డోనాలో వేగవంతంగా భూముల సర్వే

బెల్డోనా గ్రామంలో విఆర్ఒ పెద్దన్న, సచివాలయ సర్వేయర్ రాము నాయక్ ఆధ్వర్యంలో భూ సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, రైతుల కూడా బాగా సహకరిస్తున్నారని వారు తెలిపారు. గ్రామ సేవకులు భీమలింగ, రైతు వీరారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అధికారుల మాటంటే లెక్క లేదా..?

- ఎస్ఎస్ఎ ఎపిసి వేణుగోపాల్

ప్రజాశక్తి - కోసిగి రూరల్

జిల్లాస్థాయి అధికారుల మాటంటే లెక్కలేకుండా పోయిందని సర్వశిక్ష అభియాన్ జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వేణుగోపాల్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా మండలంలో ఉన్న విద్యాశాఖ, పొదుపు సంఘం, ఆ శాఖలో పనిచేసే అధికారులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సీజనల్ హాస్టళ్లను తనిఖీ చేశారు. మండలానికి 4 సీజనల్ హాస్టళ్లు మంజూరై 15 రోజులు కావస్తున్నా ఒక్క సీజనల్ హాస్టల్‌ను ప్రారంభించడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా మండలంలో చిన్న పిల్లలతో పాటు విద్యార్థులు వలసలు వెళ్తుంటే ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న


మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న వేణుగోపాల్

అధికారులపై మండిపడ్డారు. సీజనల్ హాస్టళ్లు ప్రారంభించాలని జిల్లాస్థాయి అధికారులు అనుమతులు ఇచ్చినా ప్రారంభం కాకపోవడం సిగ్గుచేటన్నారు. ఐరనగల్లు, కందుకూరు, కోసిగిలో 2 సీజనల్ హాస్టళ్లను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కరోజు గడువు ఇస్తానని, ఈలోపు హాస్టళ్లను ప్రారంభించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్కడి నుంచి స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థినులు బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంఇఒ నారాయణ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మారుతి, ప్రధానోపాధ్యాయులు నీలకంఠ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పింఛన్ల సొమ్ము స్వాహాపై విచారణ

- లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు సంతకాల సేకరణ

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని కలుదేవకుంట గ్రామంలో ప్రభుత్వం నుంచి మంజూరైన 37 మంది కొత్త పింఛన్ల సొమ్ము రూ.35,750 స్వాహాపై ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ ప్రభావతి విచారణ చేపట్టారు. బుధవారం కలుదేవకుంట గ్రామం చేరుకున్న ఆమె గ్రామ సచివాలయానికి లబ్ధిదారులను పిలిపించి విచారణ చేపట్టారు. పింఛన్ల సొమ్ము అందక ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ ప్రభావతి పేర్కొన్నారు. స్థానిక నాయకులు విఖ్యాత్ రెడ్డిని వివరణ కోరగా... కొత్త పింఛన్ల మంజూరు విషయమే తెలియదని, ఇదంతా రాజకీయ కుట్ర అని తెలిపారు. మరో గ్రూపు వారు కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏనాడూ అలాంటి నీతిమాలిన పనులు చేయబోమని, ఈ విషయాన్ని క్షుణ్ణంగా చెప్పాల్సిన వారికి చెప్పామని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KURNOOL
I.P No.7 / 2022

K.Srinivasachari. ...Petitioner
-Versus-
A.Nagabharathi and 24 others. ...Respondents
To
The Respondent No. 1
A.Nagabharathi W/o Not Known, H.No. 49/283, Behind Kakatheeya School, Madduru Nagar, A-Camp, Kurnool.
The Respondent No.9
Dastagiri S/o Not Known, H.No. 56/30-09, Kanderi Street, Near Lakshmi Narasimha Sannidi, King Market, Kurnool Town & Dist.
The Respondent No.21
Lakshmi Devi W/o Not Known, H.No. 36/299-24, Upstairs, Kummari Street, Kurnool Town &Dist.
The Respondent No.23
Gangadhar W/o. Not Known, H.No. 36/118, Upstair, Badravathi Temple Line, Kummari Street, Kurnool town & Dist.

NOTICE

Where as the petitioner filed an application under Insolvency Petition in this Hon'ble Court. The case is stands posted on 17-02-2023. Your hereby directed to appear before this Hon'ble court or appear through Advocate on your R1,R9, R21,R23 behalf on on 17-02-2023 at 10.30 A.M. without fail otherwise the matter will be settled, in your absence, by this Hon'ble Court.

By the order of the Hon'ble Court,
Dated: 17-02-2023.
D. SIVA SANKARA REDDY
ADVOCATE : KURNOOL

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S NO. 552/ 2021

శ్రీమతి J. శర్వానమ్మ. ...వాది
-Vs-
శ్రీమతి J. లలితమ్మ వగైరా.
...ప్రతివాదులు

2 వ ప్రతివాదికి దావా సమన్లు

2.శ్రీమతి J.భగీరథమ్మ తండ్రి జీ. నాగయ్య , R/o D.No.8-3455/1B /1, రహమత్ నగర్, యూసుఫ్ గుడ, హైదరబాద్, తెలంగాణ స్టేట్.

పై నంబరు దావాలో వాది దావా షెడ్యూలు దాఖలా ఆస్తిలో తనకు 1/5 వ బాగం ఇప్పించమని సదరు షెడ్యూలు ఆస్తిలో కమీషనర్‌ను వేసి షెడ్యూలు ఆస్తిని భాగ పరిష్కారం చేయమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 2వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 24-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియ జేడమైనది.

షెడ్యూలు: కర్నూలు జిల్లా కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం లోని ఆస్తి వివరములు
1. సర్వే నం.4 యక. 3.18 సెంట్లు, తూర్పు – లక్ష్మీపురం రోడ్డు. పడమర – లింగమన్న భూమి, ఉత్తరం – శంకరయ్య భూమి, దక్షిణం – లోకన్న మరియు వెంకటరెడ్డి భూమి.
2.సర్వే నం.27 యక. 3.18 సెంట్లు, తూర్పు – లక్ష్మీపురం రోడ్డు. పడమర – బిస్కట్లయ్య భూమి, ఉత్తరం – మాదిగ బజారి భూమి, దక్షిణం – పింజరి దస్తగిరి భూమి.
3.సర్వే నం. 33 యక. 3.44 సెంట్లు, తూర్పు – లక్ష్మీపురం రోడ్డు. పడమర – పింజరి హుస్సేని భూమి, ఉత్తరం – చాకలి చంద్రయ్య భూమి, దక్షిణం – శంకరయ్య భూమి.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 24-1-2023

M.R.క్రిష్ణ,
S.పాపన్న,
వాది పరం న్యాయవాదులు,

ప్రయివేట్ పాఠశాలలో డిప్యూటీ డిఇఒ తనిఖీలు

ప్రజాశక్తి - నందవరం

నందవరంలోని రెయిన్‌బో పాఠశాలను ఆదోని డిప్యూటీ డిఇఒ సుకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించి, మరోసారి పాఠశాల తనిఖీకి వస్తానని, అప్పటిలోపు అన్ని రికార్డులను తన ముందు ఉంచాలని తెలిపారు. రికార్డుల లేకపోతే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి

నందవరంలో ఉన్న రెయిన్‌బో పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిబంధనలకు విరుద్ధంగా డొనేషన్లు, ఫీజుల పేరుతో వసూలు చేస్తున్నారని, వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని పిఎస్‌యు, యుఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యాధికారులు ప్రయివేట్ పాఠశాలకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. విద్యా శాఖ, పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్‌జెడికి వినతి ఇవ్వడంతో, డిప్యూటీ డిఇఒ విచారణను వచ్చారని తెలిపారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డొనేషన్ల పేరుతో రూ.2 వేలు తీసుకొంటున్నారన్నారు. ఆ డబ్బుకు ఎలాంటి రసీదు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఎంఇఒ సుదర్శన్ రెడ్డి, పిఎస్‌యు, యుఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, ఉదయ్, రాజేష్, రంగప్ప, అజిత్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని హెబ్బటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడారు. హెబ్బటం సతీస్‌కుమార్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగన్న, ఉపాధ్యాయులు ముగ్గులను ఎంపిక చేసి మొదటి, రెండు, మూడో బహుమతులు అందజేశారు. ఉపాధ్యక్షులు వీరేష్ పాల్గొన్నారు.

జనం గుండెల్లో జగన్...

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రౌడూరు గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎంత మేరకు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. చిన్న, చిన్న


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

సమస్యల వల్ల ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్న ప్రజల సమస్యలు అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న నవరత్నాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గడపకూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయంటే ప్రభుత్వం పనితీరు ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్ రెడ్డి, అత్రి గౌడ్, ఏకంరెడ్డి, దేశాయి ప్రహ్లాదాచారి, వైస్ ఎంపిపి బుజ్జిస్వామి, సుధాకర్‌రెడ్డి, సోమిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, నర్సారెడ్డి, గురునాథ్‌రెడ్డి, శివరాం, గంగన్న, పాల్ దినకరన్, వడ్డే రాముడు, అబ్దుల్ సమ్మద్, శేషారావు పాల్గొన్నారు.


స్టడీ మెటీరియల్‌తో ఉన్న విద్యార్థులు

స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున

ప్రజాశక్తి - ఆదోని

నేషనల్ మీన్స్ కమ్ స్కాలర్‌షిప్ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, అలీం సిద్ధిఖీ, ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య పట్టణ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పురపాలక ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య ఆధ్వర్యంలో 50 మంది 8వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులు ప్రతేడాది రూ.12 వేల ప్రకారం ఆరేళ్ల పాటు స్కాలర్‌షిప్ పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమాఖ్య నాయకులు కోటన్న, బడుగు బసవరాజు, చంద్రమౌళి, శర్మ, ప్రతాప్ రెడ్డి, జంగం బసవరాజు, నూర్ ఉల్ హక్, అంతుల్ రహీంజియా, స్వాతి, వెంకటేశ్వర్లు, రమేష్ రావు, సుధాకర్, మహేష్, రంగారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఓబన్న జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని విహెచ్‌పి కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఒర్సు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా


నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్.ప్రకాష్ జైన్, నాయకులు బద్రి నారాయణప్ప, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, చెన్న బసప్ప, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మాలేకర్ శ్రీనివాసులు, లోకేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు మహాదేవ ఆచారి, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షులు బాలాజీ హాజరై మాట్లాడారు. వడ్డెర జాతి ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో సమానంగా బ్రిటీష్ వారిని ఎదురించిన ధీరుడని కొనియాడారు. వడ్డెర సంఘం నగర అధ్యక్షులు మహదేవప్ప, ప్రధాన కార్యదర్శి మోహన్, ఈరన్న హనుమంతు, గోపి, అంజి ఆర్ట్స్, జెసిబి రాజు, ఎఎంసి చంద్ర పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

- వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. బుధవారం గుమ్మనూరు గ్రామంలో గుమ్మనూరు నారాయణ చిన్న కుమారుడు బాలాజీ పుట్టినరోజు


పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నారాయణ, నాయకులు

వేడుకలను వైసిపి నాయకులు, కార్యకర్తలు మధ్యన ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం సూర్య బెల్స్ నూతన క్యాలెండర్లను నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందించడంలో సచివాలయ అధికారులు, గ్రామ వాలంటీర్ల బాధ్యత ఎంతో ఉందన్నారు. ముఖ్యమంత్రి కూడా వారికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. బీసీ నాయకులు రంగస్వామి, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న, వైసిపి నాయకులు శ్రీధర్, నారి, రమేష్, నాగరాజు, బాలకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

'ఎస్ఎఫ్ఐ పోరాటం ప్రశంసనీయం'



ప్రజాశక్తి - ఆదోని : విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాట పటిమ ప్రశంసనీయమని జ్యోతిర్మయి విద్యా సంస్థల అధినేత మురళీ బాబు, వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ ఎం.రాజేంద్ర కుమార్ తెలిపారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ పోరాటాలతోపాటు సామాజిక కార్యక్రమాల్లో కూడా ముందుండడం గొప్ప విషయమని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ... పట్టణంలో ప్రభుత్వ విద్యా సంస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భరత్ కుమార్, నాయకులు గౌస్, నాగరాజు, గణేష్, రాకేష్, రాజు పాల్గొన్నారు.

In the court of the Hon'ble District Judge, Ananthapuramu
I.A.No:1516/2022 in A.S.No: /2022

Between:
Cheruvu Bharathi ...petitioner/Appellant
And
Cheruvu Ramalakshmamma and others ...Respondents/Respondents

Notice to Respondent No:2,3 and 4

R2: Cheruvu Padmavathi W/o Late Thulasiram
R3: Cheruvu Prudvirai S/o Late Thulasiram
R3: Cheruvu Sadvika D/o Late Thulasiram
All are R/at Molagavalli (V) Aluru Mandal, Kurnool Dist.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమత్తం 19-01-2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎన్.పి.శ్రీనివాసులు, అడ్వకేటు,
అనంతపురం సెల్:9440753607

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడము ఏమనగా కె. యల్లప్ప S/O కె. మారెప్ప, ఇంటి నెంబర్: 3/292, H.ఖైరవాడి గ్రామం, గోనెగండ్ల మండలం, వారు షెడ్యూల్ ఆస్తి వారికి విక్రయ అగ్రిమెంటు ద్వారా పొందినారు. సదరు ఒరిజినల్ లింక్ రిజిస్టర్ దస్తావేజు నెంబరు: 5473/2020, Dated: 01/10/2020 2) 2623/2017, Dated: 12/06/2017 3) 1675/1989 Dated: 14/08/1989 ద్వారా పొందినారు. సదరు కె. యల్లప్ప S/O కె. మారెప్ప, ఇంటి నెంబర్: 3/292, H. ఖైరవాడి గ్రామం, గోనెగండ్ల మండలం, వారు షెడ్యూల్ ఆస్తికి సంబంధించిన లింక్ దస్తావేజు సంఖ్య 1675/1989 Dated: 01/10/1989, గల డాక్యుమెంట్ పోయినవి. ఈ డాక్యుమెంట్ కి సంబంధించిన సర్వాధికారములు నా క్లయింట్ కు కలవు. ఈ ఆస్తి పై ఎవ్వరికైనా ఎలాంటి హక్కు కానీ అధికారము కానీ ఆక్షేపణలు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల ఈ క్రింది అడ్రెస్ న్యాయవాదిని కలిసి మీ యొక్క హక్కులు కానీ అధికారములు ఆక్షేపణలు కానీ నిరూపించుకొనవలెను. లేనిచో ఈ ఆస్తి పై ఎవ్వరికీ ఎలాటి హక్కు అధికారములు లేవని భావించబడును.

కర్నూలు జిల్లా కోడుమూరు సబ్ జిల్లా కోడుమూరు గ్రామ పరిధిలోని వివరములు
సర్వేనంబరు:40/140/2, వార్డ్ నెంబర్ 18,
ఫ్లాట్ నెంబర్: 139, విస్తీరణం 133.33 చ.గ
చెక్కబంది:
తూర్పు : PlotNo: 140
పడమర : Plot No: 138
ఉత్తరం : Plot No: 115
దక్షిణం : రస్తా

M. Jagadiswara Goud,
Advocate
18/370, court road, Yemmiganur
Mobile: 9440346080, 7013547388

IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT, AT: SECUNDERABAD
I.A.No. 395 OF 2021
IN
F.C.O.P. No. 281 OF 2021

Between:
1.Mrs. Vasantham Jayasri @ Jayamma, Aged 40 years, Occ: Housewife
2.Master Vasantham Harish Reddy, S/o Vasantaham Sreenivasulu, Aged 11 years, Occ:student, Being Minor Rep. By its mother and natural Guardian Mrs.Vasantham Jayasri, Both are R/o Salabad (V), Vontimitta (M), YSR Dist, A.P
.... Petitioners
AND
Vasantham Sreenivasulu, S/o V. Ramachandra Reddy, Aged 56 years, Occ:Advocate & Chartered Accountant, R/o 12-10-587/60/19, Indiranagar Colony, Sitafalmandi, Secunderrabad 500061, Presently residing at : Kurnool
.... Respondent

Please take notice that my client Mrs.Vasantham Jayasri @ Jayamma has filed a petition for partition Under Order 39 Rules 1&2 of CPC against you and the same is pending on before Hon'le Judge, Family Court, Secunderabad and the Hon'ble Court has directed my client to informed you about the said case proceedings. The same is posted on **17-01-2023** at **10:30** AM. Be present on the above date and time when the case will be taken up for consideration. You can appear in person or through counsel. Otherwise matter will be heard and decided as per the Law.

(BY ORDER OF THE COURT)
P.INDRA KUMAR,
ADVOCATE,
OFF.:108, PICKET SECUNDERABAD 500026, CELL: 9290675054



రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రజకు అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ఆత్మకూర్ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రజక అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్‌కి నిధులు కేటాయించాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ సి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కరివేన గ్రామంలో రజక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నేడు భూములకు విలువ పెరగడం వలన అగ్రవర్ణ కులాలకు చెందినవారు రజకుల ఇనాం భూములను కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దోభీ ఘాట్ స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. జీవో నెంబర్ 363 ప్రకారం ధోబిఘాట్ స్థలాలను, చెరువులను, కుంటలను రజక వృత్తిదారులకే కేటాయించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు రజకుల అభివృద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచి దావీదు, నాగేంద్రుడు, చిన్న రాముడు, శ్రీనివాసులు, శేఖర్, రమేష్, రామకృష్ణ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలను త్వరగా ప్రారంభించండి

కొలిమిగుండ్ల : జగనన్న గృహ నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా ప్రారంభించాలని ఎంపీడీవో సుబ్బరాజు, తాసిల్దార్ దోని ఆల్‌ఫ్రెడ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తుమ్మల పెంట గ్రామ సచివాలయంలో కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా ఫేస్ వన్ క్రింద మంజూరైన హౌసింగ్ లబ్ధిదారులతో, వాలంటీర్స్‌తో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికీ 25 మంది లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టలేదని వీరందరూ త్వరగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం(హౌసింగ్), ఏఈ మద్దిలేటి, ఏపీవో గంగన్న, పంచాయతి సెక్రటరీ వెంకట సుబ్బయ్య, సచివాలయ ఉద్యోగులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రఘురాముడు, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ కుమార్ రెడ్డి, హౌసింగ్ లబ్ధిదారులు, వాలంటీర్స్ పాల్గొన్నారు. **మహానంది :** జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తాసిల్దార్ జనార్దన్ శెట్టి తెలిపారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణాల పనితీరును వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంటి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, హౌసింగ్ ఏఈ వాసు దేవుడు, ఏపీవో మనోహర్, విఆర్ఓలు, వెంకట రాముడు, చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, గ్రామ నాయకులు గజ్జ పెద్ద పకీరయ్య, రవి స్వామి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, జగనన్న లబ్దిదారులు పాల్గొన్నారు.

వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో
ప్రతి నెలా 3వ ఆదివారం ఉచిత వైద్య శిబిరం

రుద్రవరం : మండలంలోని వెలగలపల్లె-కొండమాయపల్లి పొలిమేరలో వెలసిన వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి నెలా 3వ ఆదివారం ఉచిత వైద్య శిబిరం డాక్టర్ హరినాథ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదనరెడ్డి బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న ఉచిత వైద్య శిబిరం సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. షుగరు, బిపి, ఈ.సీ.జీ, పరీక్షలు ఉచితంగా నిర్వహించి వైద్య సేవలతో పాటు సలహాలు, సూచనలు డాక్టర్లు తెలియజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి ఈడిగ కానాల నరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాటర్‌మెన్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మున్సిపాలిటీలోని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్‌లో వాటర్‌మెన పి సర్వర్ ఖాన్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు, వ్యకాసం నాయకులు డిమాండ్ చేశారు. వ్యకాసం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పీపకీర్ సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు కె.భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు గోపాలకృష్ణలు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న వాటర్‌మెన్‌పై మద్యం సేవిస్తున్న తెలుగు వాసు, అతని స్నేహితులు ముగ్గురు కలిసి దాడి చేశారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు పరమేష్, భాస్కర్, చాంద్ బాషా, మస్తాన్, రాజు, బక్కన్న, భాష తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్యారేజి కం వంతెన నిర్మించాలి

- 28న చలో సిద్దేశ్వరం జయప్రదం చేయండి
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల

రాయలసీమ రైతన్నలు బతకాలంటే సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన బదులు బ్యారేజ్ కం వంతెన నిర్మించాలని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల శోభా లాడ్జిలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రైతులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1100 కోట్లతో రెండు రాష్ట్రాల మధ్య కడుతున్న ఐకాన్ బ్రిడ్జికి వ్యతిరేకులం కాదని, రాయలసీమ రైతన్నలను దష్టిపెట్టుకొని బ్యారేజి కం వంతెన ఏర్పాటు చేస్తే రెండు రాష్ట్రాల రైతన్నలు బాగుపడతారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు రాయలసీమకు వచ్చిన అవకాశాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 28న చలో సిద్దేశ్వరం ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, కామిని వేణుగోపాల్ రెడ్డి, ఆర్‌విఎస్ కృష్ణ, డాక్టర్ పేరా శ్రీధర్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీనియర్ రాజకీయ నాయకులు చింతల సుబ్బారాయుడు, వెంకట రామిరెడ్డి, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్ లక్ష్మణ్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నాగశేషులు, పెద్ద బాబు, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే బోట్లు సీజ్ చేస్తాం

సింగోటం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తాం : తహశీల్దార్

ప్రజాశక్తి - కొత్తపల్లి

సింగోటం జాతరకు వెళ్లే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తారని, బోటు నిర్వాహకులు నిబంధనల అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి బోట్లు సీజ్ చేస్తామని తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని సింగోటం జాతరకు ఈ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో భక్తులు వెళ్తారని, సంగమేశ్వరం, సిద్దేశ్వరం గ్రామాల సమీపంలో ఉన్న కృష్ణానది నుంచి ఎవరైనా మరో బోట్ల ద్వారా ప్రయాణికులను దాటిస్తే కేసులు నమోదు చేసి బోట్లు సీజ్ చేస్తామన్నారు. ఈనెల 14వ తేదీ నుంచి సింగోటం జాతర అయిపోయేదాకా నదిలో ఎవరూ మరబోట్లు, పడవలు తిప్పరాదన్నారు. సింగోటం జాతరకు వెళ్లాలనుకున్న ప్రయాణికులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కోడుమూరులో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-కోడుమూరు

నాగార్జున విద్యా నిలయం లో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కోడుమూరు మండల విద్యాశాఖ అధికారి అనంతయ్య , పాలకుర్తి కెనరా బ్యాంక్ మేనేజర్ మహబూబాషా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మన భారతీయ సంస్కతి సంప్రదాలకు పెట్టింది పేరు సంక్రాంతి పండుగ అన్నారు. మన భారతీయ సంప్రదాయ ప్రకారం గోమాత పేడ ఇంటి ముందు చల్లు ముగ్గు వేయడం వల్ల హానికరమైన బ్యాక్టీరియా హానికరమైన వైరస్ లోపలికి రాకుండా ఇంట్లో వారంతా ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తుందన్నారు. ముగ్గులు వేయడం అనేది భారతీయ సంప్రదాయంలో ముఖ్యమైనదన్నారు. ఇంత మంచి సంప్రదాయాన్ని పాఠశాలలో బాలబాలికలకు ఉత్తేజంగా వారికి అవగాహన కలిగే విధంగా చిన్నారులకు ముగ్గుల పోటీ నిర్వహించడం సంతోషకరమన్నారు. న్యాయ నిర్ణేతలు గా మండల విద్యాశాఖ అధికారి అనంతయ్య , బ్యాంకు మేనేజర్ మహబూబ్ బాషా, ముగ్గుల పోటీల్లో ఎంపికైన బాలికలకు బహుమతులు అందజేశారు. నాగార్జున స్కూల్ డైరెక్టర్ నాగార్జున యాదవ్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కోడుమూరు నాగార్జున విద్యాలయంలో ముగ్గల పోటీలను పరిశీలిస్తున్న ఎంఇఒ అనంతయ్య , బ్యాకు మేనేజర్ మహబూబ్ బాష , తదితరులు



విజేతలను అభినందిస్తున్న దృశ్యం

జిల్లా స్థాయి పోటీల్లో నేషనల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల

జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయిపోటీలో పాల్గొన్న తమ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి బుధవారం నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందజేసినట్లు నేషనల్ విద్యాసంస్థల అధినేత డా.యస్.ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించి ఆయన మాట్లాడుతూ..తమ విద్యార్థులు కేవలం విద్యార్జనకే పరిమితం కాకుండా , వారిలో వివిధ అంశాలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని అన్నారు.తమ కళాశాల విద్యార్థులు అలీషా, రాజేశ్వరి, వసుంధర, గౌతంకుమార్ లు రాష్ట్ర స్థాయికి ఎంపికై ఒక్కొక్కరు 3000 రూపాయల నగదు పారితోషకం పొందినట్లు తెలిపారు..ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,వారిని ప్రోత్సహించిన వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మరియు అధ్యాపకులు వాహాబ్ ను ఆయన అభినందించారు.

ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని, వారు పని చేసిన ప్రాంతంలో మంచి పేరు తెచ్చుకోవడమే ఉద్యోగికి ఆనందమని ప్రభుత్వం ఉన్నత పాఠశాల హెచ్ఎం సక్రు నాయక్ అన్నారు. బదిలీపై నందికొట్కూరుకు వెళ్తున్న వ్యాయామ ఉపాధ్యాయుని, కర్నూలు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు జివి.పద్మలతను బుధవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

నందికొట్కూరు : క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్న సంక్రాంతి సంబరాలలో భాగంగా సంక్రాంతి క్రీడా పోటీలను పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ఆదేశాల మేరకు శాప్ కర్నూలు, నంద్యాల జిల్లాల కో ఆర్డినేటర్లు పెరుమాళ్ళ శ్రీనాథ్ , స్వామిదాసు రవి కుమార్, అఖిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. నందికొట్కూరు జడ్పిటీసి కలీమున్నిసా, మిడుతూరు జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, ఎంపిపి మురళికృష్ణా రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌సి భవనానికి మరమ్మతులు

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండల విద్యాశాఖ భవనం పై కప్పునకు బుధవారం మరమ్మతులు చేశారు. పై కప్పు అక్కడక్కడ దెబ్బతినడంతో వర్షాకాలంలో గోడలకు ఇమ్ము వచ్చి, నీరు కారడంతో ఎంఇఒ సుభాన్ చొరవతో మరమ్మతులు చేశారు. భవనంపై ఉన్న పాత నీళ్ళ ట్యాంక్ శిథిలమవడంతో ట్యాంక్‌ను పూర్తిగా తొలగించారు. అనంతరం భవనం పై కప్పునకు మరమ్మతులు చేయించారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న టిడిపి మహిళా అధ్యక్షులు పార్వతమ్మ

ఎస్‌జె యూత్ అధ్వర్యంలో క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్‌టిఆర్ నగర్‌లో ఎస్‌జెయూత్ అధ్వర్యంలో క్రికెట్ పోటీలను బుధవారం నంద్యాల పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు కె.పార్వతమ్మ ఘనంగా ప్రారంభించారు. ఆర్గనైజర్ కె.శివ మాట్లాడుతూ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు అర్హత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు కె.జనార్దన్ అచారి పాల్గొన్నారు.



ఆర్‌డిఒ కార్యాలయం ముదు ధర్నా చేస్తున్న అంగన్ వాడీ టీచర్లు

జిఒ నెంబర్ 1ని రద్దు చేయాలి

ప్రజాశక్తి- పత్తికొండ

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిఒ నెంబర్ వన్‌ను వెంటనే రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అంగనవాడి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ డిమాండ్ చేశారు. బుధవారం ఈశ్వర్ రెడ్డి భవనం నుంచి పత్తికొండ సిఐటియు ఆధ్వర్యంలో మద్దికెర తుగ్గలి పత్తికొండ అంగన్వాడీ టీచర్లు, సిఐటియు నాయకులు జిఒ నెంబర్ వన్ ని రద్దు చేయాలని ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అంగన్వాడి సిఐటియు కాంతమ్మ అధ్యక్షతన సిఐటియు అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి టీచర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గౌరవ వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని అన్నారు. అంగన్వాడి పోస్టుల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని డిమాండ్ చేశారు. అర్హత ఉన్నవారికి పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్‌డిఒ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ సిఐటియు మండల కార్యదర్శి బి గోపాల్, సిఐటియు మండల అధ్యక్షులు జి.కాశీవిశ్వనాథ్, సిఐటియు సీనియర్ నాయకులు ఎం.దస్తగిరి, మద్దికేర మండల కార్యదర్శి బి.రాముడు ,జిల్లా ఉపాధ్యక్షులు శోభ, విశాలాక్షమ్మ మూడు మండలాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పత్తికొండ ఈశ్వర్‌రెడ్డి భవనంలో అంగన్వాడీ టీచర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అంగనవాడి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ ఆధ్వర్యంలో పత్తికొండ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలుగా జ్యోతి, ఉపాధ్యక్షులుగా శోభ, విశాలాక్షమ్మ ,ప్రధాన కార్యదర్శిగా పద్మ ,సహాయ కార్యదర్శిగా హసీనా, మాబున్ని, లక్ష్మి, కోశాధికారిగా కాంతమ్మ ఎన్నుకున్నారు.

సంక్షేమం అభివద్ధి రెండు కళ్లు : ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కల్లుగా భావించి పనిచేస్తుందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హఫీజ్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని 4వ వార్డ్ 11వ సచివాలయం, గనిగల్లీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప తిరుగుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలను గురించి వివరించారు. వార్డులో ప్రజలు చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు తీసుకురావడంతో వాటిని అక్కడే ఉన్న అధికారులకు తెలిపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం నాయకులు ఓట్ల కోసం మాత్రమే ప్రజల వద్దకు వచ్చేవారని, గెలిచిన తర్వాత పట్టించుకునే వారు కాదన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు ప్రభుత్వ పాలనకు అద్దం పడుతున్నాయన్నారు. 2024 ఎన్నికలలో కూడా వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 4వ వార్డు కార్పొరేటర్ అర్షియా పర్వీన్, రియాజ్ బాబా, కార్పొరేటర్ జుబైర్ అహ్మద్, ఖాదర్ భాయ్, మాబుస భాయ్, చున్ను భాయ్ , ఫాజిల్ భాయ్ , హకీమ్ భాయ్, ఖాజా , కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

హక్కుల సాధనకు మరో పోరాటం అవసరం : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

భవన నిర్మాణ కార్మికులకు అనేక పోరాటాల ఫలితంగా సంక్షేమ చట్టం ద్వారా సంక్రమించిన పథకాలను కొనసాగించడం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకష్ణ కార్మికులకు సూచించారు. బుధవారం కల్లూరు సూర్యనారాయణ భవన్‌లో జి ఏసు అధ్యక్షతన శరీన్ నగర్ మట్టి పని మేస్త్రీల సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షుడు కె.సుధాకరప్ప మాట్లాడుతూ 2007లో కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం చట్టాన్ని తీసుకొస్తే నేటి ప్రభుత్వాలు ఆ చట్టాలకి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయకుండా నిర్మాణ కార్మికులు కూడా ప్రజలతో పాటు తీసుకోండని చెప్పి తప్పుడు తెచ్చి భవన నిర్మాణ కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాలను రాకుండా చేసిన ఘనత జగన్‌దేనని దుయ్యబట్టారు. రెండేళ్లుగా ఎటువంటి సంక్షేమ పథకం అమలు చేయకుండా సంక్షేమ బోర్డులో ఉన్న రూ. 825 కోట్ల ఇతర సంక్షేమ నిధులకు వాడుకున్న చరిత్ర కూడా జగన్మోహన్ రెడ్డి దే అని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు చట్టపరంగా సంక్రమించిన సంక్షేమ పథకాలను కొనసాగించి బోర్డు ద్వారా వాడుకున్న నిధులను వెంటనే ప్రభుత్వం బోర్డుకు జమ చేయాలని, లేకుంటే భవిష్యత్తులో వైసిపి ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎంజె. ఈశ్వరమ్మ, కృష్ణ, వెంకటరాముడు, వెంకటస్వామి, మరియమ్మ, దాసు, వేణు, రమాదేవి, శాంతమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండండి : మేయర్

19వ వార్డు అభివృద్ధిపై మేయర్ సమీక్ష
అర్హత ఉన్నా ప్రతి ఒక్కరికీ పథకం అందించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్: సచివాలయ పరిధిలో ఉండే ప్రజలకు అందుబాటులో ఉండాలని, సచివాలయ సిబ్బందికి నగర మేయర్ బివై. రామయ్య సూచించారు. బుధవారం మేయర్ క్యాంపు కార్యాలయంలో 19వ వార్డులో ఉన్నా 45, 46, 47, 48, 49, 50వ సచివాలయాల సిబ్బందితో తన వార్డు అభివృద్ధిపై మేయర్ సమీక్ష నిర్వహించారు. ముందుగా వార్డులోని కాలనీల్లో ఉన్న సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించారు. అనంతరం పలువురు సెక్రటరీలు కొన్ని సలహాలను చేశారు. సమస్యలన్నీ విన్న మేయర్ అన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పరిపాలన అనేది ప్రజలందరికీ చేరువ కావాలనే ఉద్దేశ్యంతో గ్రామ వార్డు సచివాలయాలను ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారన్నారు. తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. వార్డులో పింఛను నుంచి ఇంటి పట్టాల దాకా పథకం ఏదైనా సరే అర్హత వుంటే చాలు, వారికి పథకాలను అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని కార్యరూపంలోకి తెస్తే సిఎంకి కృతజ్ఞతలు చెప్పినట్లే అని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డులో ఏర్పడే స్థానిక సమస్యలు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకోరావాలని సూచించారు. నగరంలో అందరి దష్టి 19వ వార్డుపై ఎక్కువగా ఉంటుందని, సమస్య పెద్దగా అవ్వకముందే పరిష్కరిద్దామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, నాయకులు శివరాం, కుమార్ రెడ్డి, జిలాన్ బాష, వేదవతి, సుభాషిణి, తిరుపాలు, చిన్న, శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ బివై.రామయ్య



మాట్లాడుతున్న పిడిఎస్‌యు కర్నాటక రాష్ట్ర కార్యదర్శి మనోజ్ ఆజాద్

ఎన్ఇపి విద్యార్థులకు మరణ శాసనం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం విద్యార్థులకు మరణ శాసనం అని పిడిఎస్‌యు కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి మనోజ్ ఆజాద్ అన్నారు. బుధవారం కర్నూలులో నూతన విద్యా విధానం అమలుపై జిల్లా సదస్సు నిర్వహించారు. సదస్సుకు జిల్లా అధ్యక్షుడు అఖండ అధ్యక్షత వహించగా కర్ణాటక విద్యార్థి సంఘటన రాష్ట్ర కార్యదర్శి మనోజ్ ఆజాద్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడుతూ మోడీ షాలు ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ఒకే విద్య విధానం పేరుతో ప్రాంతీయ భాషలను ప్రమేయం లేకుండా హిందీ సంస్కృతం భాషలను విద్యార్థులపై రుద్దుతున్నారన్నారు. విద్యార్థులకు ప్రశ్నాపత్రం పరాక్ అనే ప్రవేట్ సంస్థకు అప్పజెప్పి విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రాల స్వతంత్రతను లేకుండా విద్యావిధానాన్ని అమలు చేయడం ద్వారా విద్యార్థులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని అన్నారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ విదేశీ యూనివర్సిటీల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనివల్ల ఉన్నత విద్య అందరి ద్రాక్షలా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసపరించుకొని 3,4,5 తరగతుల విలీన పక్రియను ఆపాలని డిమాండ్ చేశారు. దానికి సంబంధించి 84,85,117 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది, నగర కార్యదర్శి రమణ మొదలైన వారు పాల్గొన్నారు.


క్రీడాకారుల సంక్షేమానికి కషి చేదాం


- జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సిఇఒ రమణ

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్ : యువ క్రీడాకారుల సంక్షేమానికి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఎల్లపుడు కృషి చేస్తుందని జిల్లా క్రీడా శాఖ సిఇఒ పివి.రమణ వ్యాఖ్యానించారు. బుధవారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి శాప్ షూటింగ్ బాల్ ఎంపిక పోటీలను ఆయన స్పోర్ట్స్ అథారిటీ ప్రధాన శిక్షకులు నటరాజరావు సెట్కూర్ మేనేజర్ సత్యనారాయణతో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఇఒ రమణ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో శాప్ లీగ్ పేరుతో పోటీలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవులకు అండ సిఐటియు జెండా

ప్రజాశక్తి- గూడూరు : సిఐటియు 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు జరిగే సిఐటియు జాతీయ17వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన మండలంలో ఉన్న కార్మికులను కోరారు. దేశానికి స్వాతంత్రం రాకమునకు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి చట్టాలను సాధించుకుంటే ఆ చట్టాలను కేంద్ర బిజెపి రాష్ట్ర వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ దేశం పెట్టుబడిదారులు కొమ్ముగాస్తుందన్నారు.





లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీలు

అనుమతులు లేని మరబోట్లు, పుట్టీలు నడిపితే సీజ్

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కొత్తపల్లి మండలం సంగమేశ్వరం, సిద్దేశ్వరం సమీపంలోని కృష్ణానదిలో మరబోట్లు, పుట్టీలు నడిపేందుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, లేనిపక్షంలో సీజ్ చేస్తామని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ హెచ్చరించారు. నదుల్లో మరబోట్లు, పుట్టీలు నడిపేందుకు డైరెక్టర్ ఆఫ్ పోర్ట్స్, ఎపి కాకినాడ రేవు నుంచి లైసెన్సులు పొందాల్సి వుంటుందని తెలిపారు. బోటు సామర్థ్యం, భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని లైసెన్సులు మంజూరు చేస్తారన్నారు. తెలంగాణ ప్రాంతంలో జరిగే సింగోటం జాతరకు నంద్యాల జిల్లా నుండి తరలి వెళ్లే ప్రయాణికులకు భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసే నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డితో కలిసి పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్, మత్స్యశాఖ, టూరిజం అధికారులతో ఆయన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలోని సంగమేశ్వరం, సిద్దేశ్వరం ప్రాంతాలకు చెందిన మరబోట్లు, పుట్టీలు కృష్ణానదిలో నడిపేందుకు అనుమతులు లేనందున నిషేధిస్తూ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతం వారి మరబోట్లు, పుట్టీలకు లైసెన్సులు ఉంటే అందులో ప్రయాణించే ప్రయాణికుల నుండి ఒక్కక్కరికి 30 రూపాయలు చొప్పున రాయల్టీ వసూలు చేసి సంబంధిత గ్రామ పంచాయితీకి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికుల భద్రతా కారణాల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పోలీసు, రెవెన్యూ, విపత్తుల శాఖ, ఇరిగేషన్, ఫిషరీస్ తదితర శాఖలతో పికెటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంగమేశ్వరం, సిద్దేశ్వరం ఘాట్ల మధ్య బోట్ల నిబంధనలను అతిక్రమించి బోట్ల నిర్వహణ, ఘాట్ల నుండి సోమశిల వరకు మరబోట్లు, పుట్టీలు నడిపితే వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సింగోటం జాతరకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా సిద్దేశ్వరం గ్రామం నుండి నందికొట్కూరు, ఆత్మకూరు డిపోల నుండి అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. అధిక సంఖ్యలో ప్రయాణీకులు బుక్ చేసుకోదలిస్తే ఆయా డిపో మేనేజర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.



సింగోటం జాతర నేపథ్యంలో అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

16,423 మందికి జగనన్న తోడు ఆర్థికసాయం

- లబ్దిదారుల ఖాతాల్లో రూ.35.10 లక్షల వడ్డీ జమ
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో చిరు వ్యాపారాలు చేసుకునే వారికి జగనన్న తోడు 6వ విడత ఆర్థికసాయం కింద 16,423 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.35.10 లక్షల వడ్డీ జమ చేశామని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా జగనన్న తోడు పథకం కింద చిరు వ్యాపారులకు, సాంప్రదాయ వృత్తిదారులకు 6వ విడతలో భాగంగా రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికలారెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు 6వ విడత కింద ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 2083 మంది లబ్ధిదారులకు రు.3,59,949, బనగానపల్లిలో 3126 మందికి రూ.7,48,260, డోన్‌లో 1,929 మందికి రూ.3,50,670, నందికొట్కూర్‌లో 1867 మందికి రూ.2,71,613/, నంద్యాలలో 1091 మందికి రూ.1,81,581, పాణ్యంలో 760 మందికి రూ.1,60,655, శ్రీశైలంలో 1568 మందికి రూ.3,52,497, అర్బన్‌లో 3999 మందికి రూ.10,85,443 ఖాతాల్లో నేరుగా వడ్డీ రాయితీ జమ చేశామన్నారు. అనంతరం జగనన్న తోడు 6వ విడత వడ్డీ రాయితీ జమ మొత్తాన్ని సంబంధిత లబ్ధిదారులకు వారు అందచేశారు.

నేటి నుండి శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - శ్రీశైలం

మకర సంక్రమణాన్ని పురస్కరించు కుని శ్రీశైలంలో నేటి నుండి 18వ తేదీ వరకూ సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రారంభం రోజున స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని యాగశాల ప్రవేశం చేసి స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం సాయంకాలం అగ్ని ప్రతిష్టాపన, ఆ తర్వాత ధ్వజారోహణ, ధ్వజ పతాకావిష్కరణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు వాహన సేవలు, అలంకారాలు, స్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

రైతుల పక్షాన రైతు సంఘం నిరంతర పోరాటం

- శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి
- రైతు సంఘం రైతు వాణి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఎపి రైతు సంఘం నిరంతరం రైతుల పక్షాన నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతువాణి-2023 క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్‌లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఏ సీజన్లో ఏఏ పంటల విత్తనాలు వేయాలి, ఏ నేలలో ఏ పంటలకు అనుకూలంగా ఉంటుందని, తెగుళ్ళ నివారణ, వ్యవసాయ శాస్త్రవేత్తల అభిప్రాయాలు, సూచనలు రైతువాణి ద్వారా రైతులకు అందించడం అభినందనీయమన్నారు. గిట్టుబాటు ధర, అతివృష్టి, అనావృష్టి సందర్భంగా ప్రభుత్వం ద్వారా ఆయా పంటలకు నష్టపరిహారం సాధించుటకు ఏ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ ఎపి రైతు సంఘం నిరంతరం పోరాడుతూ రైతుల పక్షాన పని చేస్తుందన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు కొనసాగించాలని, మోటార్లకు మీటర్లు బిగించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఎపి రైతు సంఘానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగు రైతు పోరాటానికి అన్ని రాజకీయ పార్టీల, రైతు సంఘాల సహకారం కావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు యాదాటీ నాగేంద్రుడు ,జిల్లా నాయకులు సంజీవరాయుడు, వీరన్న, మండల అధ్యక్షుడు మాభాష, రైతు నాయకులు నల్లకాలువ రాముడు, వ్యకాసం నాయకుడు ఎం నరసింహ నాయక్, సిఐటియు ఆత్మకూరు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్

విజయ పాల డైరీలో తొలగించిన

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- గాంధీ విగ్రహం ముందు సిఐటియు ఆధ్వర్యంలో వినూత్న నిరసన

ప్రజాశక్తి - నంద్యాల

విజయ పాల డైరీలో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, కార్యదర్శి కేఎండి.గౌస్, కోశాధికారి వెంకట లింగంలు డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను తొలగించడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ విగ్రహనికి వినతి పత్రంతో పాటు విగ్రహం ముందు కళ్ళు, చెవులు, నోరు మూసుకుని వినూత్న నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా అన్యాయంగా విజయ పాల డైరీ యాజమాన్యం గత 18 నుండి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను అకారణంగా నాలుగు నెలల కిందట తొలగించడం అన్యాయమని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనేక సార్లు జిల్లా లేబర్ అధికారులకు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంగా విధుల్లోకి తీసుకుంటామని హామీ నిచ్చి ఇప్పటికీ నాలుగు నెలలు గడుస్తున్నా తీసుకోకపోవడం బాధాకరమైన విషయ మన్నారు. అధికారులు, విజయ పాల డైరీ యాజ మాన్యం కార్మికులను ఆదుకోవాలని లేకపోతే భవిష్యత్తులో అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల డైరీ కార్మికులు ప్రసాదు, సుబ్బయ్య, ప్రభాకర్, నాగరాజు, జైలాం, వెంకట్రావు, నరసింహ, హుసేని, కార్మికులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందచేస్తున్న నాయకులు, కార్మికులు

సివిల్ సప్లయ్ హమాలీలకు కూలి రేట్లు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

సివిల్ సప్లయ్ హమాలీలకు కూలి రేట్లు పెంచాలని, ఇఎస్ఐ అమలు చేయాలని, దసరా బోనస్ చెల్లించాలని కోరుతూ సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ కార్యదర్శి గోపాల్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద, స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్‌కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి ప్రతి నెలా రేషన్ ఇస్తున్నారంటే సివిల్ సప్లై హమాలీ కార్మికులు లోడింగ్, అన్లోడింగ్ చేయడం వలనేనని, అలాంటి కార్మికుల పనిని గుర్తించలేని ప్రభుత్వం గుడ్డిదని విమర్శించారు. కార్మికుల కూలి రేట్లు గత సంవత్సరం డిసెంబర్ చివరినాటికి ముగిసినా నేటి వరకు పెంచకపోవడం దుర్మార్గమన్నారు. పెండింగ్ ఈఎస్ఐ కేసులను ఉపసంహరించుకొని ఈఎస్ఐని ప్రతి కార్మికుడికి అమలు చేయాలన్నారు. దీనివల్ల ప్రతి కార్మికుని కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు. గతంలో ఎంఎల్ఎస్ పాయింట్ దగ్గర దసరా బోనస్ చెల్లించి స్వీట్స్ కూడా ఇచ్చేవారని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందరికీ బ్యాంకులలో వేస్తూ పండగ చేసుకోండని చెప్తున్నారని, పని చేసే కార్మికునికి మాత్రం పండగ లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో చలో విజయవాడకైనా, నిరవధిక సమ్మె కైనా సిద్ధపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు దస్తగిరితోపాటు హమాలీ కార్మికులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** సివిల్ సప్లయ్ హమాలీలకు వేతనాల పెంపు జీవోను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కె.భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందికొట్కూర్‌లోని సివిల్ సప్లై పాయింట్ దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో హమాలీలు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ ధర్నాకు నాయకులు కృష్ణ, వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. వ్యకాసం జిల్లా నాయకులు పకీర్ సాహెబ్, హమాలీల సంఘం నాయకులు నాగరాజు, సీతారాం, ఖాజా, ముత్తు తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** సున్నిపెంట కాలనీలో సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ సప్లై స్టాక్ పాయింట్ గోడౌన్ దగ్గర హమాలీలు నిరసనను వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి చిన్న మారెన్న మాట్లాడారు. సిఐటియు మండల సహాయ కార్యదర్శులు ఎం.మల్లికార్జున, మనీ, జి.మల్లికార్జున, ఎం.చిన్న ప్రతాప్, భీమ లింగడు, మురళి పాల్గొన్నారు.





గిరిజన వికలాంగురాలికి మూడు చక్రాల సైకిల్‌ను ఇస్తున్న సర్పంచి, పంచాయతీ కార్యదర్శి

కలెక్టర్ పర్యటనతో ఆదివాసులకు సేవలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

మండలంలోని నాయిని చెరువు చెంచుగూడెంలో నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ సామాన్ జిలాని ఆకస్మిక పర్యటనతో అడవి బిడ్డలైన చెంచు గిరిజనులకు అధికార యంత్రాంగం సేవలు అందించడం ప్రారంభించారు. గూడెంకి చెందిన వికలాంగ వృద్ధురాలు దాసరి ఈదమ్మకు మూడు చక్రాల వాహనాన్ని సర్పంచి దొర్నిపాటి వెంకటలక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ హక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాల వల్ల గిరిజనులకు ప్రభుత్వ సేవలు అందడం లేదన్నారు. సాంకేతిక కారణాలను పరిష్కరించి ప్రతి ఒక్కరికి సేవలు అందజేస్తామన్నారు. విద్యుత్, తాగునీరు అందుతున్నాయని, ఇంటర్నల్ రోడ్లు నిధుల లేమితో కొంత ఆలస్యం అవుతుందన్నారు. త్వరలోనే నాయిని చెరువు గిరిజన గూడెంను సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. రేషన్, ఆధార్, పాన్ కార్డు తదితర సౌకర్యాలను కల్పించేందుకు ఆధార్ సెంటర్‌ను ఇక్కడే ఏర్పాటు చేసి తప్పులను సరి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సుబ్బారెడ్డి, ఆధార్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెంచుల గృహాల సర్వేపై నిర్లక్ష్యం చేయరాదు

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని పలు చెంచు గిరిజన గూడెంలో ఉన్న చెంచుల గృహాల సర్వేపై నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో మేరీ, తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. బుధవారం కొత్తపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామస్థాయి అధికారులకు చెంచుల గృహాల సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు చెంచుగూడెంలలో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి కమిటీ అధికారులు చెంచు గూడెంలో గృహాలు ఎంతమందికి ఉన్నాయి.? ఎంతమందికి లేవన్న సమాచారం సర్వే చేసి ఇవ్వాలన్నారు. గ్రామస్థాయి అధికారుల కమిటీలో పంచాయతీ కార్యదర్శి, గిరిజన గూడెంలో ఉన్న పాఠశాల టీచర్, ఐటిడిఎ సిబ్బంది, గ్రామ వాలంటరీ ఉంటారన్నారు. అందరూ కలిసి సర్వేను పూర్తి చేసి ఉన్నతాధికారులకు పంపాలన్నారు. గృహాలు అవసరమైన చెంచులందరికీ ఆర్డిటి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తామన్నారు. గ్రామస్థాయి అధికారి క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డి శ్రీనివాసులు నాయుడు, ఎంఇఒ శ్రీరాములు, ఐటిడిఎ ఎపిఒ రాజు నాయక్, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూరు

కార్మిక హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు అన్నారు. బెంగళూరులో సిఐటియు 17వ ఆలిండియా మహాసభ జరుగనున్న సందర్భంగా బుధవారం సిఐటియు జెండాను జిల్లా అధ్యక్షులు యేసురత్నం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆలిండియా మహాసభలో కార్మిక, ప్రజల సమస్యలపై చర్చించి పోరాటాలు ఉధతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లయ్య, చాంద్ బాషా, కలిముల్లా, రైట్ భాష, ముర్తుజావలి, ఫరూక్, గణపతి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



సిఐటియు జెండా ఎగుర వేస్తున్న జిల్లా అధ్యక్షుడు వి.ఏసురత్నం

మహాశివరాత్రి ఏర్పాట్లను ఇఒ పరిశీలన

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలో ఫిబ్రవరి 11 నుండి 21వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న బుధవారం ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర పరిధిలో వివిధ విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. కృష్ణదేవరాయ గోపురం, నాగుల కట్ట, అమ్మవారి ఆలయం, కళ్యాణ మండపం, స్వామివారి నిత్య కళ్యాణ మండపం మొదలైన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ ఉత్సవ రోజులలో స్వామివారి ఆలయ ముఖమండపంలో మరో క్యూలైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న క్యూలైన్ల కంటే కొంచెం ఎత్తులో క్యూలైన్ ఏర్పాటు చేయాలన్నారు. మరో క్యూ లైన్ ఏర్పాటు చేయడం వల్ల భక్తులు స్వామివారి దర్శనానికి ఎక్కువ సమయం వేచి ఉండకుండా అవకాశం ఉంటుందని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా వివిఐపిలకు, విఐపిలకు వేరువేరుగా గ్యాలరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో ఉత్తర, పశ్చిమ భక్తులు పాగాను దర్శించుకునేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఉన్న ప్రదేశంలో కొంత భాగం సామాన్య భక్తులకు, మరికొంత శివ స్వాములకు కూర్చునేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. మహాశివరాత్రి రోజున స్వామి అమ్మవాళ్ళ కళ్యాణోత్సవం జరిపించే నాగుల కట్ట వద్ద తగు ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం భక్తులకు కనపడేలా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రామకృష్ణ, ఆలయ ఏఈఓ హరిదాసు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారెడ్డి, ప్రజా సంబంధాల అధికారి శ్రీ నివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ శాస్త్రి, స్తపతి ఉమా వెంకట జవహర్లాల్, రెవెన్యూ విభాగపు పర్యవేక్షకులు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇఒ లవన్న

కల్లు, మద్యం దుకాణాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ తనిఖీ

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్లలోని ఆర్ఎస్ రంగాపురం రోడ్డులో ఉన్న కల్లు, మద్యం దుకాణాలను నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ రవికుమార్ రెడ్డి తన బృందంతో బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ దుకాణాలలో కల్తీ మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,కేసులు పెట్టి జైలు పంపిస్తామన్నారు. మద్యం దుకాణాలలో బ్రాండ్లను, అమ్మకాలను, పరిసర పరిస్థితిని పరిశీలించారు.

వైసిపికి ప్రజలే బుద్ధి చెబుతారు : సిపిఎం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, నాయకులు రామచంద్రుడు, సుబ్బారాయుడు పేర్కొన్నారు. జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బండిఆత్మకూరులోని బస్టాండ్ వద్ద జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభలు, సమావేశాలకు వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వం కాలం నాటి 1861వ చట్టాన్ని వెలికి తీసి ప్రజా సంఘాలపై, ప్రతిపక్ష పార్టీలపై నిరంకుశంగా అమలు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనాన్నరు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలే కూలదోస్తారని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే విధంగా చర్యలు చేపట్టాలని, జీవో 1ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాభాష, రఫీ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** కార్మిక ఉద్యోగ ప్రజా సంఘాల స్వేచ్ఛను హరించే జీవో నంబర్ ఒకటిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు వై ఎల్లయ్య, వైవి వెంకటేశ్వర్లు, జి.షేబా రాణి డిమాండ్ చేశారు. బేతంచెర్లలోని పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్‌లో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంజీవ నాయుడు, బాలయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో బి రామాంజనేయులు, జె శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్, జలంధర్, ఎస్‌కే భాష, గుంతకల్ భాష, పుల్లయ్య, రామళ్లకోట భాష, మద్దిలేటి స్వామి, జీపు మద్దయ్య, రాము నాయక్, పుల్లన్న నాయక్, నాగలక్ష్మి, గుల్జార్‌బీ, రాణి, లారీ వర్కర్స్, ఆటో వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్, హమాలీ వర్కర్స్ తదితర యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.





బేతంచెర్లలో రాస్తారోకో చేస్తున్న నాయకులు, కార్మికులు



బహుమతులు

'గురురాజా'లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడా మైదానంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మహిళా ఉపాధ్యాయులకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ పి పద్మా రెడ్డి విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో 80 మంది మహిళ ఉపాధ్యాయులు పాల్గొని మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే రీతిలో ముగ్గులను వేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

ప్రతిభను గుర్తించేందుకే క్రీడా పోటీలు

ప్రజాశక్తి - పగిడ్యాల

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి వున్న ప్రతిభను గుర్తించేందుకే క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జెడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి పేర్కొన్నారు. బుధవారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో జగనన్న క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గ పరిదిలో 72 క్రికెట్ టీమ్‌లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని చెప్పారు. పగిడ్యాల మండలంలో 18 క్రికెట్ టీమ్‌లు అడుతున్నాయని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని సూచించారు. మంచి ప్రతిభ కనపరిచి మండలానికి, జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ సుభాన్, ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న, వైసిపి నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, మండ్ల మురళీ, పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న నాగిరెడ్డి


మాట్లాడుతున్న నాయకులు

ఎల్ఐసి ఏజెంట్లు ఐక్యంగా సమస్యలపై పోరాడాలి

ఆళ్లగడ్డ : ఎల్ఐసి ఏజెంట్లు ఐక్యతగా నిలిచి సమస్యలపై పోరాడాలని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) అసోసియేషన్ నాయకులు కృష్ణారెడ్డి, నాగభూషణం శెట్టిలు తెలిపారు. బుధవారం పట్టణంలోని జీవిత బీమా సంస్థ కార్యాలయంలో ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నంద్యాల బ్రాంచ్‌లో త్వరలో జరగనున్న లియాఫీ ఎన్నికలపై ఏజెంట్ల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు మల్లికార్జున రెడ్డి, కాశీం వలి, జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు నేటి నుండి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రభుత్వం ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈనెల 19వ తేదీన పాఠశాలలు పునం ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. సెలవులలో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సమ్మేటివ్ ఆన్సర్ స్క్రిప్ట్స్ వాల్యు చేసి పిల్లలకి ఈ నెల 20న ఇవ్వాలని, మార్క్స్ ఎంట్రీని ఈ నెల 22కు పూర్తి చేయాలని పాఠశాలల యాజమాన్యాలకు తెలిపారు.

తప్పుల సవరణకు 26 వరకు అవకాశం

నంద్యాల కలెక్టరేట్ : ఏప్రిల్‌లో జరిగే ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన వెబ్ అప్లికేషన్‌లో విద్యార్థి వివరాల తప్పులను ఈ నెల 26వరకు సరిచేసుకోవచ్చని డిఇఒ అనురాధ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెచ్ఎంలు స్కూల్ లాగిన్‌లో సవరణ ఎంపిక (ఎడిట్ ఆప్షన్)లోకి వెళ్లి విద్యార్థి డేటాలో ఎడిట్ చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని హెచ్ఎంలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

అహోబిలంలో వైభవంగా ధనుర్మాస పూజలు

ఆళ్లగడ్డ : అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో గత నెల 16న ప్రారంభమైన ధనుర్మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం వేకువజామునే ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల చార్యులు, అర్చక బృందం గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కిడ్నాప్ కేసులో వ్యక్తి అరెస్టు

మహానంది : కిడ్నాప్ కేసులో వ్యక్తిని అరెస్టు చేసినట్లు మహానంది పోలీసులు బుధవారం తెలిపారు. పోలీసులు మాట్లాడుతూ మహానంది మండలం సీతారామపురం గ్రామానికి చెందిన జయ నారపు రెడ్డిని అదే గ్రామానికి చెందిన బుడ్డా శ్రీనివాస్ రెడ్డి కిడ్నాప్ చేశారని బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ముద్దాయి శ్రీనివాస్ రెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు ఆదేశించినట్లు చెప్పారు. బండి ఆత్మకూరు ఎస్ఐ బాబు ఆధ్వర్యంలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందన్నారు.

దళిత శ్మశాన వాటికల ఏర్పాటుకు జిఒ హర్షణీయం

నంద్యాల రూరల్ : దళితుల శ్మశాన వాటికల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జిఒ విడుదల చెయ్యడం హర్షించదగ్గ విషయమని మాలమహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బెల్లం రాజ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో దళితులు స్మశానాలకు స్థలాలు లేకపోతే తమను సంప్రదిస్తే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పడం సంతోషకరమన్నారు. కావున జిల్లాలోని ప్రతి గ్రామంలో స్మశానాలు లేకపోతే ప్రభుత్వం జారీ చేసిన జీవో ఆధారంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు నక్క జయన్న, నంద్యాల డివిజన్ ఉపాధ్యక్షులు అన్నపురెడ్డి దేవదాసు, తాలూకా అధ్యక్షులు జిడి ఓబులేసు, తాలూకా ఉపాధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు.

మంత్రి బుగ్గన సహకారంతో పట్టణాభివృద్ధి

ప్రజాశక్తి-డోన్

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో డోన్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని , అందులో భాగంగా ప్రజా సౌకర్యార్థం అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో నాలుగు తీర్మానాలను ఆమోదించినట్లు చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపిన అంశాలు. డోన్ పట్టణంలోని ప్రతి వార్డుకు రూ.20 లక్షలు వార్డుల్లో మౌలిక వసతుల కోసం కౌన్సిల్లో ఆమోదం తెలిపి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి పంపామన్నారు. కొల్లా వృద్ధుల ప్రయివేటు ఏజెన్సీ ద్వారా క్లియర్ చేయాలని, ఒక నివేదికలను రూ.20లక్షల చొప్పున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా కేటాయించినట్లు తెలిపారు. పాత పెండింగ్ బిల్లులు రూ.56 లక్షలు క్లియర్ చేసినట్లు వివరించారు. పై అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు వివరించారు.



మాట్లాడుతున్న చైర్మన్ సప్తశైల రాజేష్

జగనన్న సంక్షేమ పాలనకు అడుగడుగునా ఆదరణ : ఎమ్మెల్యే


రుద్రవరం : ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రెడ్డిపల్లి గ్రామస్తులు

ప్రజాశక్తి - రుద్రవరం

అడుగడుగునా ఆదరణ అదే జగనన్న సంక్షేమ పాలనని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. బుధవారం రుద్రవరం సచివాలయం-1 పరిధిలోని రెడ్డిపల్లె, తువ్వపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు, పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్, గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీచైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపిపి బాలస్వామి, సర్పంచ్ బైరి విజయలక్ష్మి, నాయకులు తిమ్మయ్య, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, బైరి బ్రహ్మం, దేవరింటి జాకీర్ హుస్సేన్, ఏరువా కృష్ణమూర్తి, కొల్లం పుల్లయ్య, బైరి శంకర్, యువ నాయకులు సింగతల మహేశ్వర రెడ్డి, హరి నారాయణ, బాలేశ్వర రెడ్డి, ప్రసాద్ రెడ్డి, పాణ్యం చంద్ర, తహశీల్దార్ వెంకట శివ, ఎంపిడిఒ మధుసూదన్ రెడ్డి, ఉపాధి ఏపీఓ ప్రతాప్, పిఆర్ ఏఈ వెంకటరాముడు, ఏవో జోత్స్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్, కార్యదర్శులు, మహమ్మద్ రఫీ అరవింద నాయక్, మౌనిక, విద్యుత్ ఏఈ రామచంద్రారెడ్డి, వీఆర్వోలు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** మండలంలోని మల్యాల గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ ఆర్థర్ పాల్గొన్నారు. గడప గడపకు ఎమ్మెల్యే వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉసేనయ్య, బ్రాహ్మణ కొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డి , ఉర్దు అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షుకురు, తహశీల్దార్ పుల్లయ్య, ఎంపీడీఓ శోభారాణి, మండల వ్యవసాయ అధికారి శ్రావణి , విద్యాధికారి ఫైజున్నిసా బేగం, పంచాయతీ రాజ్ ఏఈ ప్రతాప్ రెడ్డి, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ వేణు మాధురి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఆశీర్వాదమ్మ , విద్యుత్ శాఖ ఏఈ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు పక్కిర పేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు కౌన్సిలర్ షహనాజ్, వార్డు ఇంచార్జ్ రహంతుల్లా ఆధ్వర్యంలో 74వ రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కరపత్రాలను ప్రజలకు అందజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావలి, రాష్ట్ర వృత్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, అడ్వకేట్ శ్రీనివాసులు, వైసిపి కౌన్సిలర్, వార్డు నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల మండల కేంద్రం, 20 పంచాయతీలలోని నాలుగు గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి అన్నారు. మండలంలోని బలపాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ చిన్న మద్దయ్య ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమలేష్ రెడ్డి, గూని నాగరాజు, ఎద్దులన్న, మద్దిలేటి, శేఖర్, వెంకటేశ్వర్, మూర్తిజావలి, రంగస్వామి, రామానాయుడు, వల్లూరు భాష తదితరులు పాల్గొన్నారు.




బేతంచర్ల : బలపాలపల్లెలో మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న

ప్రజాశక్తి - బేతంచర్ల

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న 125వ జయంతి వేడుకలు బుధవారం బేతంచర్ల పట్టణంలో వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులు మక్కల సుబ్బరాయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వడ్డెర ఓబన్న చిత్రపటానికి వడ్డెర సంఘం మండల కన్వీనర్ డేరింగుల సుబ్బరాయుడు, మొక్కల సుబ్బరాయుడు, మురళి లంక సుబ్బరాయుడు, మధు లాలప్పలు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వడ్డే ఓబన్న ముఖ్య అనుచరుడుగా ఉంటూ సైన్యాధిపతిగా సేవలందించి ఎన్నో మన్ననలను పొందారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీలో పూచికత్తులు లేకుండా రుణాలు ఇప్పించాలని కోరారు. శివ లింగడు, రంగడు, తిరుమలేష్, చల్లా రాజు, మద్దిలేటి, శివ, రాముడు, మధు, అమర్ స్వామి, ఏ మధు, మురళి తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లలోని శ్రీ లలిత సుందరేశ్వర స్వామి దేవస్థానంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి వడ్డెర సంఘం నాయకులు నివాళులు అర్పించారు. వడ్డెర సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు సహాయ వెంకటయ్య, వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, రాజు, వెంకటేష్, బత్తుల శ్రీనివాసులు, శ్రీరామ్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** పట్టణంలోని స్థానిక రోటరీ క్లబ్‌లో వడ్డే సుబ్బారాయుడు అధ్యక్షతన వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో వడ్డే సుబ్బరాయుడు అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, అనంతరం కేక్ కటింగ్ చేసారు. ప్రజాసంఘాల నాయకులు ఎం సుధాకర్, పల్లె నర్సింహా రెడ్డి, కరీం బాషా, అప్పపోగుల వేంకటసుబ్బయ్య బందెల ఓబులేసు, వడ్డే ఆంజనేయులు, దిల్క్ బాషా, లాయర్ నరసింహ, నారాయణ స్వామి, నవీన్, మాబు, మురళి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


కొలిమిగుండ్లలో నివాళి అర్పిస్తున్న నాయకులు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

వాలంటీర్లు సైనికుల్లా పని చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి పాములపాడు

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో గ్రామంలోని వాలంటీర్లు సైనికుల్లా పని చేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. బుధవారం పాములపాడులో మిడుతూరు, జూపాడుబంగ్లా, కొత్తపల్లి, పాములపాడు మండలాల వాలంటరీలు, కోఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని, ఈ క్రమంలో చిన్న చిన్న తప్పిదాలు జరిగినట్లయితే వాలంటరీలు సేవాభావంతో ప్రజలకు అందవలసిన పథకాలను అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి జ్యోతి, వైసిపి నాయకులు రామలింగేశ్వర రెడ్డి, చౌడయ్య, నాలుగు మండలాల వైసిపి నాయకులు, సర్పంచులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవస్థానానికివిరాళం

బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానం అభివృద్ధికి భక్తులు రూ.1,00,116 లను విరాళం ఇచ్చినట్లు ఆలయ ఈవో రామానుజన్ బుధవారం తెలిపారు. గుంటూరు చెందిన లక్ష్మీ వెంకట మస్తాన్ రావు విరాళాన్ని ఆలయ ఈవో రామానుజన్ , ఆలయ మాజీ చైర్మన్ పిఆర్ వెంకటేశ్వర్ రెడ్డిలకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు సిబ్బంది పాల్గొన్నారు.


చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం ఇస్తున్న భక్తులు

సైకో పాలనను సాగనంపేందుకు సమిష్టిగా పోరాడాలి : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాగిస్తున్న సైకో పాలనను సాగనంపేందుకు సమిష్టిగా పోరాడాలని టిడిపి శ్రీశైలం నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరులోని టిడిపి కార్యాలయంలో ఆత్మకూరు మండల, పట్టణ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, అర్థరాత్రి చీకటి జీవోలు జారీ చేస్తూ సైకో లాగా సిఎం జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సభలకు, ర్యాలీలకు తండోప తండాలుగా తరలి వస్తున్న జన ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేకే జీవో నెంబర్ 1ని తీసుకువచ్చారని అన్నారు. నియోజకవర్గంలో శిల్పా చక్రపాణి రెడ్డి పని కూడా అయిపోయిందని, రానున్నది టిడిపి ప్రభుత్వమేనని అన్నారు. ఆత్మకూరు పట్టణంలో నిర్వహించే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, వేణు గోపాల్, కలిముల్లా, తిరుపతయ్య, అబ్దుల్లాపురం బాషా, రాజా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాఘుర్, శాబుద్దిన్, శంకరయ్య శర్మ, వెంకట్రావ్, ఫక్రుద్దీన్ గంగాధర రెడ్డి, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజా శేఖర్ రెడ్డి

విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండలంలో ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్థంభాలకు మండల విద్యుత్ శాఖ అధికారులు బుధవారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని ముచ్చుమర్రి గ్రామ పరిధిలోని పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఒక పక్కకు వాలిపోవడంతో ప్రమాదాలు జరగకుండా ముందస్తు మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. పంటలు కోత సమయంలో ఒక పక్కకు వాలి స్థంబాలు కూలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరమ్మతులు చేశామన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ఎన్ వెంకటేశ్వర్లు, జెఎన్ఎం బిచ్చాలు, శ్రీకాంత్, చంద్రమౌళి, శ్రీను తదితరుల పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

విద్యార్థులు లక్ష్యంతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, గురువులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. బుధవారం పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎస్ఓఎస్ నోయిడా ఇంటర్నేషనల్ పరీక్షల్లో 9 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్ వచ్చిన సందర్భంగా వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యతమైనదన్నారు. ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుందని, విద్యార్థులు పేద, ధనిక తేడా లేకుండా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, భావితరం మీదేనన్నారు. సంకల్పంతో చదవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ , ఎంఈఓ బాలాజీ నాయక్, సీఐ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ నాగ రవీంద్రుడు, పిడి సాయి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే



ఆధ్యాత్మికత, ఆహ్లాదాన్ని పెంచేవి విహారయాత్రలు

- అనంత విద్యార్థుల హిస్టారికల్ టూర్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

విహారయాత్రలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికతను పెంచేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అనంత విద్యాసంస్థల అధినేతలు అనంత రామ సుబ్బారెడ్డి, అనంత విజయలక్ష్మిలు అన్నారు. అనంత డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అనంత రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో హిస్టారికల్ టూర్‌కు బుధవారం బయలుదేరారు. ఈ సందర్భంగా అనంత రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల విహారయాత్రలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాలలోని వివిధ చారిత్రాత్మ ప్రదేశాలను, ఆలయాలను విద్యార్థులతో కలిసి సందర్శించనున్నట్లు తెలిపారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని మున్నార్, కొచ్చిన్, గురువాయర్, హొగ్నకాల్ వాటర్ ఫాల్స్, భవానీ, పళని, శ్రీరంగం ఆలయాలను సందర్శిస్తామన్నారు.


రికార్డులను తనిఖీ చేస్తున్న ఎడిఎ రాజశేఖర్

ఫర్టిలైజర్ షాపులను ఎడిఎ తనిఖీ

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్యాపిలి పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ జిల్లా అధికారి ఎడిఎ రాజశేఖర్ ఎఒ షేక్షావలితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. కామదేను, సౌజన్య, మల్లికార్జున రాజేష్ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రూ. 1.47 లక్షల విలువైన స్టాకును తాత్కాలికంగా నిలుపుదల చేశారు. పురుగు మందుల నాణ్యతను పరిశీలించారు. ఎడిఎ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎరువులు విక్రయించిన ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.

ఉపాధి పనులు వేగవంతంగా గుర్తించండి : ఎపిడి

- చాగలమర్రి

గ్రామాల్లో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి పనులను వేగవంతంగా గుర్తించాలని ఏపీడీ సాంబశివరావు తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని ఉపాధి కార్యాలయంలో క్షేత్ర సహాయకులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలన్నారు. ఉపాధి కూలీలకు, జాబ్కార్డులకు ఆధార్ సీడింగ్ వేగవంతం చేయాలన్నారు. ఉపాధి. పథకంలో ఉద్యాన పంటలకు ఇస్తున్న సబ్సిడీలను రైతులకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ఉపాధి కూలీలకు వందశాతం ఉపాధి పనులు లభించేలా పనులను గుర్తించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీవో నిర్మల,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు. **రుద్రవరం :** మండలంలోని ప్రతి గ్రామంలో 200 మందికి తగ్గకుండా ఉపాధి పనులు చేపట్టాలని ఎంపీడీవో మధు సూదనరెడ్డి తెలిపారు. ఉపాధి హామీ పనులపై సమీక్ష కార్యక్రమాన్ని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కూలీలు ఆధార్ అనుసంధానం కాని వారు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ప్రతి ఇంటి దగ్గర 2 నుంచి 5 మునగ చెట్లు పంపిణీ చెయ్యన్నుట్లు తెలిపారు. వివరాలు సేకరించాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో ఏపీవో ప్రతాప్ క్షేత్ర సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఉపాధి పనులను ఎంపిడిఒ తనిఖీ

కొలిమిగుండ్ల : మండలంలోని చింతలాయపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో సుబ్బరాజు బుధవారం తనిఖీ చేశారు. ఉపాధి కింద ఫామ్ పాండ్స్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో గంగన్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం, టెక్నికల్ అసిస్టెంట్ చెన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ఆత్మకూరు

మండలంలోని అమలాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తహశీల్దార్ ప్రకాశ్ బాబు హాజరై మాట్లాడారు. అనంతరం పిల్లల అలంకరణలు, పాఠశాల అవరణలోని పండుగ వాతావరణం చూసి అభినందించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రుక్మిణీ, ఉపాధ్యాయులు, విఆర్ఒ భాస్కర్, సచివాలయ గ్రామ కార్యదర్శి ముర్తుజా, ఇంజనీర్ అసిస్టెంట్ సౌమ్య, అంగన్వాడీ కార్యకర్తలు కళావతి, బుజ్జమ్మ, వాలంటీర్లు పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరు పట్టణంలో శ్రీ ప్రగతి హైస్కూల్‌లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు పతంగులు ఎగుర వేసే పోటీలు నిర్వహించారు. అనంతరం చిన్నారులపైన రేగు పండ్లు పోశారు. కరెస్పాండెంట్ శకుంతల మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు కో ఆర్డినేటర్లు పి.అర్ చవాన్, విజయలక్ష్మి, అనురాధ,ఆధ్వర్యంలో నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పి.చంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి విశిష్టత విద్యార్థులకు తెలియడం కోసం ఇలా సంక్రాంతి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలుగు అధ్యాపకులు కె.గురప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మీర్జాపురం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. వెట్కస్ ప్రిన్సిపల్ రాముడు, అధ్యాపకులు చారిస్ శివలింగారెడ్డి, మధుసూదన్, ప్రసాద్, ప్రశాంతి, స్వాతి, వరలక్ష్మి, చంద్రకళ, స్వప్న, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** మండలంలోని ముత్యాలపాడు సమీపంలోని బర్డ్స్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను బుధవారం బర్డ్స్ సంస్థల అధినేత పాల్ రాజారావు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిర్వహించారు. గంగిరెద్దులు, రేగి పండ్ల స్నానాలు, పాల పొంగు, భోగి మంటలు తదితర కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. హెచ్ఎం సింధూర, ఒకేషనల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ తరుణ్, బర్డ్స్ కోఆర్డినేటర్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.. **పాణ్యం :** పాణ్యంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల ముగ్గులు, హరిదాసు వేషాలు, గాలి పటాలు ఎగురవేశారు. జ్వాల స్కూల్, లక్ష్మి గాయత్రి స్కూల్, కె.అర్.అర్.పాఠశాలల డైరెక్టర్స్ వాసుదేవ రెడ్డి, లక్ష్మి నారాయణ, సురేష్‌లు సంక్రాంతి విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని శ్రీ విజ్ఞాన భారతి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను కరస్పాండెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ చైతన్య రాణి, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష ముఖ్యఅతిథిగా విచ్చేసి సంబరాలను ప్రారంభించారు. చిన్నారులకు భోగిపళ్ళను తలమీద పోసి వారిని ఆరోగ్యంగా ఉండాలని ఆశీర్వదించారు. భోగిమంటలు వెలిగించి విద్యార్థులతో కోలాటం నృత్యాన్ని ఏర్పాటు చేసి కోలాహలంగా సంబరాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలను విద్యార్థులతో వేయించి వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ వేడుకలలో అధ్యాపకులు కంబయ్య, నరేంద్ర, వెంకటయ్య ,రవి తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు : అమలాపురంలో..


రుద్రవరంలో..


కొలిమిగుండ్ల లో..


ఆళ్లగడ్డలో..


పాణ్యంలో..


చాగలమర్రిలో..